నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 28, మే 2023 | 16 పేజీలు




## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ పమేలా



16లో...

# ధాన్యం దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు



- కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యంబస్తాలు
- తూకాలను నిలిపివేస్తున్న కేంద్రాల నిర్వహకులు
- లబోదిబోమంటున్న అన్నదాతలు

గుండాల ప్రభాతవార్త : తూకం వేసిన బస్తాలను దించుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెడుతూ దిగుమతికి నిరాకరిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి దిగుమతి నిమిత్తం వెళ్లిన లారీలు రోజుల తరబడి మిల్లుల వద్దనే పేరుకుపోతున్నాయి. ఫలితంగా కేంద్రాలకు రావాల్సిన వాహనాలు వారం రోజులు గడిస్తే తప్ప కొనుగోలు కేంద్రాల వైపు కనిపించడం లేదు. ఫలితంగా ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు ఎగుమతి నోచుకోక కేంద్రాలోనే ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నాయి. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో ధన్యాం కొనుగోలు ప్రారంభించి సుమారుగా నెలరోజులు గడిచిపోతున్న 50శాతం మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోయినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా గుండాల మండలంలో 16 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ నేటికి 50శాతం ధాన్యం మిల్లులకు ఎగుమతి చేయలేకపోయారు.

8లో...

## శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా ఆదేశాలు




**ఇంత వరకు వ్యవసాయశాఖకే పరిమితం**

**అన్ని శాఖల అధికారులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు**

నడిగూడెం, ప్రభాతవార్త : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశానికి వెన్నుముక రైతు. రైతులు నిరంతరం శ్రమిస్తేనే పంటలు పండుతాయి. తద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది. శాస్త్రవేత్తలతో రైతులకు రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు ఏ ఏ మోతాదులో వాడాలి, పంటల సాగులో అంతరించాల్సిన పద్ధతులు, పంటల అధిక దిగుబడి సాధనకు సూచనలు తదితర అంశాలపై రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయశాఖకు

2లో...

## వర్షంలో తడిసిన ధాన్యం కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ




- పంటల సాగును ముందుకు తీసుకురావాలి
- రైతుల సంక్షేమంలో దేశానికి రాష్ట్రం దిక్సూచిగా మారింది
- ధాన్యం కొనుగోలులో అధికారుల సేవలు అభినందనీయం

నల్లగొండ టౌన్, ప్రభాతవార్త : అకాల వర్షాలతో కల్లాల్లో తడిసిన వరి ధాన్యం కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, పంటల సాగును ముందుకు తీసుకురావడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల నుండి రైతాంగాన్ని కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారని ఆయన వెల్లడించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మే మాసాంతానికి మొదటి పంట, నవంబర్ చివరికి రెండవ పంట నాట్లు పూర్తికి ప్రభుత్వం సంకల్పించిందని

# శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి

సంబంధించిన కార్యక్రమాలన్నీ మండలాల స్థాయిలో రైతు వేదికల నుండి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు వేదికలను మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకోవచ్చు. రైతు సదస్సులు, సమావేశాలకే పరిమితం చేయకుండా వివిధ శాఖల అధికారులు కూడా సమావేశాలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇంత వరకు రైతు వేదికల్లో వ్యవసాయ శాఖకు సంబంధించిన సదస్సులు మాత్రమే నిర్వహించారు. ఇక నుండి మిగిలిన శాఖలకు కూడా వెసులుబాటు కలిగింది. వానాకాలం, యాసంగి సీజన్లు ప్రారంభమయ్యే సమయంలో, ఆ తరువాత కొద్ది రోజులు మాత్రమే రైతు వేదికలను రైతులు ఉపయోగించుకునే వారు. మిగిలిన రోజుల్లో రైతు వేదికలతో అంతగా పని ఉండడం లేదని గమనించిన ప్రభుత్వం వివిధ శాఖల అధికారులు రైతు వేదికల్లో శాఖాపరమైన సమావేశాలు నిర్వహించుకోవచ్చని ఆదేశించడంతో పూర్తి స్థాయి వినియోగంలోకి రానున్నాయి. రాష్ట్రంలో ఒక్కొక్క రైతు వేదికను రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 31 అక్టోబర్, 2020న జనగాం జిల్లా కొడకండ్లలో తొలి రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత రాష్ట్రమంతటా 2604 రైతువేదికలను నిర్మించి ఆయా క్లస్టర్లలో ప్రారంభించారు. ప్రతి ఐదు వేల ఎకరాల సాగు విస్తీర్ణాన్ని వ్యవసాయ క్లస్టర్‌గా విభజించి ఏఈవోలను నియమించి రైతు వేదికలను ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా వేదికలను నిర్మించి సౌకర్యాలు కూడా కల్పించారు. వీటిల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలు కూడా ఈ వేదికల ద్వారా వెల్లడిస్తారు. పంటల సాగులో రైతుల సందేహాలను నివృతి చేయడంతో పాటు అధిక దిగుబడి సాధనకు అవగాహన కల్పిస్తారు. అంతే కాకుండా ఈ వేదికల నిర్వహణకు గాను ప్రభుత్వం నెలకు రూ. 9 వేలు ఏప్రిల్, 2022 నుండి అందజేస్తుంది. విద్యుత్ బిల్లుల చెల్లింపు, రైతు సదస్సుల నిర్వహణ తదితర ఖర్చుల నిమిత్తం ఈ పైకాన్ని వినియోగిస్తారు. మండల కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. సమావేశాల నిర్వహణకు పలు సందర్భాల్లో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ క్రమంలో విశాలంగా ఉన్న రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండడంతో వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో రైతు వేదికలను ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవో) రైతు వేదికల వద్ద నిత్యం అందుబాటులో ఉంటారు. రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ వ్యవసాయశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# వర్షంలో తడిసిన ధాన్యం కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ



మొదటి పేజీ తరువాయి

వెల్లడించారు. మార్చి చివరకు ధాన్యం కొనుగోలు పూర్తి అవుతుందని వివరించారు. అందుకు అనుగుణంగా జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. అనంతరం సభలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో మాట్లాడగా అందుకు స్ప ందించిన మంత్రి జగదీష్‌రెడ్డి తుఫాన్‌కు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన స్పష్టం చేశారు. ఈ తరహాలో భారతదేశంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన మరో రాష్ట్రం ఎక్కడా లేదన్నారు. నిజం చెప్పాలంటే ధాన్యం కొనుగోలులో అధికారుల సేవలు అభినందనీయమని ప్రశంసించారు. విధానాలను అమలుపరిచే భాద్యత వరకు శాసనకర్తలకు పరిమితమని, అమలు పరిచే భాద్యత ఖచ్చితంగా అధికారుల మీద ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అక్కడక్కడా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు సూచనలు చేయాలని, రాద్ధాంతం చేయడం ద్వారా ఒనగూరే ప్రయోజనం ఉండదన్నారు. ప్రతి మీడియా హౌస్‌కు ఓ ఎజెండా ఉందని ఆయన అన్నారు. జరుగుతున్న దానిని జరగలేదని చెప్పేందుకు ఆ మీడియా హౌస్‌లు పోటీ పడుతున్నాయన్నారు. అభివృద్ధి ఇష్టం లేని పత్రికలు ఈ తరహా ప్రచారానికి పూనుకున్నారని ఆయన మండిపడ్డారు. ఇన్నేళ్ల నుండి రైతాంగం గురించి పట్టించుకున న్న పాపాన పోలేదని ఆయన విరుచుకుపడ్డారు. ఎవరి ఎజెండాలను ఉటంకించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అటువంటి ట్రాప్‌లో ఏ ఒక్కరూ పడొద్దని ఆయన ప్రజాప్రతినిధులకు ఉద్బోదించారు. ఈ తరహా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రజాప్రతినిధిగా అక్కడికక్కడే పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. మీడియా హౌస్‌ల ప్రచారానికి స్పందించాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని ఆయన ప్రజాప్రతినిధులకు తేల్చి చెప్పారు. జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రనాయక్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**డబ్బులు వసూలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి: అలుగుబెల్లి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ జడ్పీ ఫ్లోర్ లీడర్**



పీఏపల్లి మండలంలో కోదండపురం గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని బస్తాలలో నింపి లారీకి ఎత్తకపోవడంతో బస్తాల్లో నింపిన ధాన్యం మొలకెత్తాయి. దీనికి తోడుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముడుపులు చెల్లిస్తేనే వారి ధాన్యాన్ని మొదట కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనిపై స్పందించి మంత్రి ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారా అని జడ్పీటీసిని అడిగిన సందర్భంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఎమ్మెల్యేను కూడా రైతులు అడ్డుకున్నారని సమాధానం ఇచ్చింది. ఈ విషయంపై ఎమ్మెల్యే, జడ్పీటీసి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఒకానొక సందర్భంలో జడ్పీటీసి శోభారాణి కంటతడి పెట్టుకున్నారు.

**ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి జడ్పీటీసికి లేదు: రవీంద్రనాయక్, దేవరకొండ ఎమ్మెల్యే**

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి జడ్పీటీసికి లేదు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నాను. రాజకీయ దురుద్దేశ్యంతోనే జడ్పీటీసి మాట్లాడుతున్నారు. ప్రజల మధ్యలో ఉండకుండా హైద్రాబాద్‌లో ఉండే జడ్పీటీసికి రైతుల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు.

# మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మెడికల్ కాలేజీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీ రిజ్వీ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, రాష్ట్రంలో నూతన మెడికల్ కాలేజీలల్లో మౌలిక సదుపాయాల కల్పన జరుగుతున్న పనులపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా రిజ్వీ, రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మెడికల్ కాలేజీల్లో వచ్చే తరగతుల ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే సూచించిన పనుల నిర్మాణం, వసతుల కల్పన, మెడికల్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఏవైనా సమ్యలు ఉంటే సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా తెలియపరచాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, సంబంధిత వైద్య అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని, తత్కాలిక వసతికోసం హాస్టల్ తరగతి గదులు ల్యాబ్ నిర్వహణకోసం ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని, సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాలరావు, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, ప్రోగ్రా ఆఫీసర్ డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్, వైద్యకళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సిఎం కప్ క్రీడలకు జిల్లా క్రీడాకారులు




**మహబూబాబాద్, మే27, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయిలో జరిగే సిఎం కప్ క్రీడా పోటీలకు మహబూబాబాద్ జిల్లా నుండి క్రీడాకారులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా శనివారం ఎన్‌టిఆర్ స్టేడియం నుండి క్రీడాకారులు, కోచ్‌లతో లైజన్ అధికారులు హైద్రాబాద్ వెళ్లే బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 28 నుండి 31వరకు హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియం, గచ్చిబౌలి, సరూర్‌నగర్, జింఖానాగ్రౌండ్, కె.వి.బి.ఆర్ యూసఫ్‌గూడ స్టేడియంలో రాష్ట్రస్తాయిలో సిఎం కప్ క్రీడలు జరుగుతున్నాయని జిల్లాస్థాయిలో విజేతలైన క్రీడాకారులకు రాష్ట్రస్థాయికి పంపుతున్నట్లు తెలిపారు. క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి అనిల్‌కుమార్, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్వాసనకు కారణమైన పాడుబడ్డ బావి మూసివేత

## సహకరించిన ఎమ్మెల్సీ పల్లాకు, కాంట్రాక్టర్‌కు కృతజ్ఞతలు



**వేలేరు ప్రభాతవార్త మే 27:**

గుండ్లసాగర్ గ్రామంలోని ఓ పాడుబడ్డ బావినుండి దుర్వాసనా వస్తున్న కారణంగా గ్రామ ప్రజలు సమస్యను సర్పంచ్ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెల్లారు. ఈ విషయంపై సర్పంచ్ గాదె ధర్మారెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుమారు 60 గజాల వెడల్పు 7 కోలల లోతుగల భావిని పూడ్చుడానికి చిన్న గ్రామం అవడంతో నిధులు కొరత కారణంగా ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా అయన చోరవతో కార్పొరేట్ లింగాల కంశిక్రిష్ణ రెడ్డి తన సొంత యంత్రాలతో బావిని పూడ్చి వేయడం జరిగిందని తెలిసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పల్లా సూచన మేరకు గ్రామ దుర్గంధ బావిని పుడ్చినందుకు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డికి, కాంట్రాక్టర్ వంశీ కృష్ణా రెడ్డికి ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య, ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జడ్పీటీసీ చాడ సరిత విజేంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ వంగ ఎల్లయ్య, వార్డు మెంబార్లకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజనాల శ్రీహరిని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్‌విప్, ప్రజాప్రతినిధులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి మాతృమూర్తి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకొని రాజనాల శ్రీహరిని పరామర్శించి ఆ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుబూతి తెలియజేసిన ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, ప్రజాప్రతినిధులు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వరరావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ డిప్యూటి మేయర్ ఎంబాడి రవీందర్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, మాల కుమ్మరి పరుశురాములు, ఎండి షఫి, రాచర్ల జగన్‌తో పాటు ప్రముఖులు పాల్గొని రాజనాల శ్రీహరిని పరామర్శించారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. స్థానికంగా శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎనో ్న పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి పాటు పడుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలన్ని అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి లక్షలాది పేద విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుతా ్వనిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్స య్యు, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీడీవో యర్రయ్య, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, ఎంపిటిసిలు పల్లా నర్సిరెడ్డి, సునీత, శెట్టి జ్యోతి సతీష్, సర్పంచ్‌లు దొడ్డి మానస నర్సిం హరావు, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, యాతాకుల వీరస్వామి, వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, బొల్లం శ్రీనివాస్, భోనగిరి ఉపేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

## స్వచ్ఛంధ సంస్థలు సమాజసేవలో ముందుండాలి

*కోదాడ రూరల్, మే 27 ప్రభాతవార్త*

సామాజిక సేవలో వాసవి క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని నయానగర్‌లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీల పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స ్వచ్ఛంధ సంస్థలు సామాజిక సేవలో ముందుండాలన్నారు. స్వచ్ఛంధ సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపునిస్తుందన్నారు. వాసవి క్లబ్ సామాజిక సేవలు విస్తృతపరచాలన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని స్వచ్ఛంధ సంస్థలు లక్ష్యంగా తీసుకోవాలన్నారు. వీధుళ్లలో, పలు కూడళ్లలో సిమెంట్ బెంచీలు ఏర్పాటు వృద్ధులు, వికలాంగులు, గర్భిణీలు కొంత సేపు విశ్రాంతి తీసుకోవడడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. వాసవి క్లబ్ కార్యక్రమాల్లో తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, నాయకులు అనంతారపు బ్రహ్మం, వంటిపులి శ్రీనివాస్, రాయపూడి వెంకటనారాయణన, వెంపటి ప్రసాద్, జగిని ప్రసాద్, యర్రా శ్రీనివాసరావు, పబ్బ గీత, చల్ల విజయ్‌శేఖర్, పందిరి సత్యనారాయణ, కోటేశ్వరరావు, ఇమ్మడి సంధ్యారాణి, యాదా రాణి తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల, మే 27 ప్రభాతవార్త*




భవన నిర్మాణ కార్మికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్‌రావు అన్నారు. మండల పరిధిలోని తాడ్వాయి గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో శనివారం భవన నిర్మాణ కార్మికుల పరీక్షల శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల నాయకులు కోల ఆంజనేయులు, సిపిఎం పార్టీ నాయకులు మాతంగి వెంకన్న, కోట వెంకటేశ్వర్లు, వల్లోజు శ్రీను, మొలుగూరి సైదులు, సోము పుల్లయ్య, వైద్య సిబ్బంది శ్రవణ్‌కుమార్, నజీర్, మహేష్, నజీర్, పవన్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల ఎత్తివేతకు డిమాండ్

*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త*

మోతె మండలం విభళాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో చోటుచేసుకున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆందోళన చేపట్టగా పోలీసులు దాడులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండించారు. అందుకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవ సాయ కార్మిక సంఘం నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు.

# గొర్రెల పంపిణీకి లబ్దిదారుల ఎంపిక

*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త*

మండలంలో రెండవ విడత గొర్రెల పంపిణీకి పశు సంవర్ధకశాఖ అధికారులు లబ్దిదారులను ఎంపిక చేశారు. తెల్లబెల్లి గ్రామంలో 157 మంది గొల్ల, కురుమలకు గాను 103 మందిని, రత్నవరంలో 50 మందికి గాను 42 మంది, వల్లాపురంలో ఐదుగురిని ఎంపిక చేసినట్లు నడిగూడెం పశు వైద్యాధికారి అఖిల తెలిపారు. 212 మందికి గాను 150 మంది మాత్రమే వారి వాటా బ్యాంకుల్లో డిపాజిట్ చేసినందున ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. యూనిట్ విలువ రూ. 1.75 లక్షలు కాగా రైతు వాటా రూ. 43,750 చెల్లించాలి. రూ. 1,32,250 ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఎంపిక చేసిన లబ్దిదారుల వివరాలను గ్రామాల్లో వెరిఫై చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అధికారుల నుండి ఆదేశాలు రాగానే గొర్రెల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# భాదిత కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేసిన అంజి యాదవ్

*అనంతగిరి, మే 27 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కొత్తపల్లి సిల్వరాజు భార్య కొత్తపల్లి ఉమారాణి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ శనివారం భాదిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పేదరికంలో ఉన్న కుటుంబానికి ఆయన ఆర్ధిక సహాయంగా రూ. 10 వేలు నగదును అందజేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నకిరేకంటి సుందర్‌రావు, గ్రామ పెద్దలు సత్యానందం, కొత్తపల్లి సైదులు, నకిరేకంటి శ్రీను, కొత్తపల్లి వెంకన్న, కొత్తపల్లి సుధాకర్, మేదరమెట్ల వెంకటి, కొత్తపల్లి బాబు, కుక్కల తిరుపయ్య, కొత్తపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీత భీమా కోసం సర్టిఫికెట్స్ అందజేయాలి

*కోదాడ రూరల్, మే 27 ప్రభాతవార్త*



గీత కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన గీతా భీమా పథకం కోసం ఆధార్ కార్డు, వారి సంబంధిత నామిని కోసం మహిళల ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జీరాక్స్ తప్ప కుండా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు అంజదేయాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కెఎల్ఎన్ ప్రసాద్ తెలిపారు. త్వరలో గీత కార్మికుల రైతు భీమా మాదిరిగా గీత భీమా కూడా అమలు కావస్తుందని ఆయన తెలిపారు.

# ఫుట్‌బాల్ ఇంటర్ లీగ్‌లో సత్తా చాటిన కరిష డానియల్

*అనంతగిరి, మే 27 ప్రభాతవార్త*



హైద్రాబాద్ నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడ వి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్ బాల్ ఇంటర్ టోర్నమెంట్‌లో మండలం లోని కిష్టాపురంకు చెందిన కరిష డానియెల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చి తన టీమ్‌కు విజయాన్ని అందించారు. డానియెల్ మాటా ్డుతూ క్రీడలో ్ల రాణించేందుకు తాత, మాజీ సర్పంచ్ మోజేష్, తమ తల్లిదండ్రులు మధు, నీతూ ప్రోత్సాహమే కారణమని తెలిపారు. తన క్రీడా ప్రతిభను పెంపొందించుకుని భారతదేశంకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశం తరపున ఆడాలనేదే ప్రధాన కోరిక అన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రముఖులు డానియెల్‌ను అభినందించారు.

# ఉచితంగా కళ్లద్దాల పంపిణీ

*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ జంపాల శ్రీనివాస్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించి కంటి పరీక్షలు చేశారు. కళ్లద్దాలు అవసరం ఉన్న వారికి శనివారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. 90 మందికి కళ్లద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, ఎంపిటిసి జ్యోతి సతీష్, మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి తదితరులు పాల్గొన్నారు.

# గోడౌన్ నిర్మాణానికి స్థలం కేటాయింపు

*నడిగూడెం, మే 27 ప్రభాతవార్త*



నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వల్లాపురంలో గోడౌన్ నిర్మాణానికి పాలకవర్గం తీర్మానించింది. శనివారం జిల్లా సహకార శాఖ అధికారి శ్రీధర్ సదరు స్థలాన్ని పరిశీలించారు. 1000 గజాల ప్రభుత్వ స్థలాన్ని గోడౌన్ నిర్మాణానికి కేటాయిస్తూ స్థలాన్ని అప్పగిస్తూ పత్రాలను డీసీవో శ్రీధర్‌కు అందజేశారు. త్వరలో గోడౌన్ నిర్మాణ పనులను ప్రారంభిసా ్తమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుట్టా రమేష్, సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, డైరెక్టర్లు వెంకన్న, వెంకటరెడ్డి, ఆర్ఐ బాబా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు పట్టుదలను పెంచుతాయి: డీసీసీబీ చైర్మన్




**ఆలేరు, మే 27, ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు విజయం సాధించాలనే పట్టుదలను పెంచుతాయని అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో స్థానిక జెడ్‌పీహెచ్‌ఎస్ హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో మహేందర్ అన్న యువసేన రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మహేందర్ అన్న యువసేన పట్టణ అద్యక్షులు జూకంటి వెంకటేష్ అధ్యక్షతన, నిర్వహించిన టోర్నమెంట్‌కు ముందుగా ఆడుతున్న జెట్లు జనగా వర్సెస్ మియాపూర్ జట్లను టాస్ వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ పట్టణ అద్యక్షులు పూల శ్రవణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో నైపుణ్యం చూపిన వాళ్లే విజేతలు అవుతారని, క్రమశిక్షణతో ఆటు నిర్వహించి నట్లయితే అనేక టోర్నమెంట్‌లు మనకు బాటలు వేస్తాయని అన్నారు. భవిష్యత్తులో మహేందర్ అన్న యువసేన తరపున క్రీడలను ప్రోత్స హించేందుకు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేస్, కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య, మాజీ సర్పంచులు చింతకింది మురళి, దాసి సంతోష్, మాజీ పట్టణ అద్యక్షులు మురిగాడి వెంకటేస్, కుండే సంపత్, జింకల రామకృష్ణ, వస్పరి శివకుమార్, రాజు, ముదికొండ శ్రీకాంత్, పత్తి వెంకటేష్, ఎస్కె మహముద్, పల్లె మహేస్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసకుంటాం

**ఆలేరు, మే 27, ప్రభాతవార్త:**



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన దుకాణాదారుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ విత్తన తనిఖీ బృందం సభ్యులు పద్మావతి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహా, బజ్జూరి విశ్వనాథం విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారుల బృందం సబ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణ లైసన్నును, రశీద్ పుస్తకాలను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి రైతులు ఎవరు కూడా విడిగా ఉన్న విత్తనాలను కొనరాదని తెలిపారు. లైసెన్స్ ఉన్న దుకాణంలోనే కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ తనికీ బృందంలో ఆలేరు మండల అదికారి పద్మజ, ఎంఏఓ పావని, ఎంఏఓ గుండాల లావణ్య, ఎస్ఐ వెంకటశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

**కోదాడ టౌన్, మే 27 ప్రభాతవార్త**



కేవలం విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోగలమని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నెరవేర్చాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని సంఘ భవనంలో సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా బిఫార్మసీ మూడవ సంవత్సరం చదువుతున్న ప్రతిభ కలిగిన పేద బ్రాహ్మణ విద్యార్థి మరిగంటి ఆనందికి ఆమె తండ్రి లక్ష్మణాచార్యులుకు కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు కార్యవర్గం చేతుల మీదుగా రూ. 10,125 అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఎళ్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ బొల్లు రాంబాబు, కార్యదర్శి యర్రంశెట్టి లక్ష్మీనర్సయ్య, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలి

**చిట్యాల, మే 27 ప్రభాతవార్త**



బేడ బుడగ జంగాలకు ప్రభుత్వ పథకాలన్నీ అమలు చేయాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. తెలంగాణ సంస్కృతిలో ప్రధానమైన బుర్రకథలు, యక్షగానాలు, తోలుబొమ్మలాటలు, జంగం దేవర వేషాలకు ప్రతీక అయిన వీరుల చరిత్ర లన్నింటిని అద్భుతంగా చెప్పగలిగిన నేర్పిరితనం ఉన్న బేడ బుడిగ జంగాల వృత్తి క్షీణించిపోయి దుర్బరమైన జీవితాన్ని సాగిస్తున్నారన్నారు. దళితులలో అంతర్భాగమైన వీరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళిత బంధి దరి చేరడం లేదన్నారు. కళ్లెం రామచంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పర్వతం శ్రీనివాస్, సిరిశాల స్వామి, చల్లా రమేష్, కూరపాటి అనిల్, కళ్లెం రవీందర్, పర్వతం లింగస్వామి, సిరిశాల స్వామి ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ బాల ఉగ్రలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

**కోదాడ రూరల్, మే 27 ప్రభాతవార్త**



మండల పరిధిలోని యర్రవరం శ్రీశ్రీశ్రీ బాల ఉగ్ర లక్ష్మీనర్సింహ స్వామిని శనివారం బిఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రేణుక దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ బాల ఉగ్రలక్ష్మీనర్సింహ స్వామి కోరిన కోర్కెలకు కొంగు బంగారంగా, నిత్యారాధనలతో విరాజిల్లుతుందని, స్వామి వారిని దరి శ్ంచుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఇతర రాష్ట్రాల నుండి స్వామి వారి దర్శనానికి వేలాదిగా తరలివస్తున్న భక్తులను చూస్తుంటే కనువిందుగా ఉందని, స్వామి వారి నిజ స్వరూపం తెలుస్తుందన్నారు. శ్రీశ్రీశ్రీ బాల ఉగ్రలక్ష్మీనర్సింహ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భాషబోయిన భాస్కర్, చిలుకూరు జడ్పీటీసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, సైదిబాబు, బరపటి కోటేశ్వరరావు, అన్నం అంజిరెడ్డి, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రామతులసికి గౌరవ డాక్టరేట్ ప్రధానం

**కోదాడ టౌన్, మే 27 ప్రభాతవార్త**



పట్టణంలోని నయానగర్‌కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కొల్లు రామతులసి శనివారం తమిళనాడులో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అధికారుల నుండి గౌరవ డాక్టరేట్ అవార్డు స్వీకరించారు. విద్యా, సామాజిక రంగాల్లో మహిళా చైతన్యంలో విశేష కృషి చేస్తున్న ఆమె సేవలను గుర్తించి సేవా రంగంలో యూనివర్సిటీ ఆమెకు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రకటించి ప్రధానం చేసింది. తమిళనాడులోని హోటల్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కెఎ మనోకరన్, డాక్టర్ జై హరిదాస్, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును భాద్యతగా స్వీకరించి భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుందరమూర్తి, డాక్టర్ గుణవంత, సినీ నటుడు డాక్టర్ భార్గవ్ కృష్ణమూర్తి, డాక్టర్ లక్ష్మీదేవి, మంజుభార్గవి, డాక్టర్ ఏ. రమేష్, డాక్టర్ రవిచందన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు, మే 27, ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ పరిధిలో 12వ వార్డుకు చెందిన ఆలేటి కేతాన్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మృతుని కుటుంబాన్ని శనివారం రోజున పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ జల్లి నరసింహులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిమ్మి శివమల్లు, ఆలేటి అనిల్, ఆలేటి బాస్కర్, జింకల భరత్, ఆలేటి అజయ్, వారి కుటుంబ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

**చిట్యాల, మే 27 ప్రభాతవార్త**

చిట్యాల పట్టణంలోని 7వ వార్డుకు చెందిన జిట్ట అంజమ్మ, జోగు లక్ష్మమ్మలు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి శనివారం పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు జిట్ట బొందయ్య, జిట్ట చంద్ర కాంత్, జగిని భిక్షంరెడ్డి, పోలేపల్లి సత్యనారాయణ, చిత్రగంటి నాగ రాజు, పాల పరమేష్, యూత్ అధ్యక్షులు చిత్రగంటి ప్రవీణ్‌పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ వల్లే పదవులు: వేణుగోపాల్‌రెడ్డి

<u>మిర్యాలగూడ క్రైం, మే 27 ప్రభాతవార్త</u>

తెలంగాణ ఇచ్చింది..తెచ్చింది..కాంగ్రెస్ పార్టీ అని, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ వల్లే పదవులు అనుభవిస్తున్నారని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్‌లు అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అసమర్థులని, స్థానిక సమస్యలు, మంత్రుల దృష్టికి తీసుకవెళ్లలేదని, కనీసం ప్రస్తావించలేదని విమర్శించారు. తెలంగాణ అత్మాభిమానం దెబ్బతీసే విధంగా అత్మీయ సమ్మేళనం నిర్వహించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల సమయంలో జిమ్మిక్కులకు పాల్పడకుండా అభివృద్ధి కోసం పాటుపడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, నల్లగొండ డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిద్దూనాయక్,గుంజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా జవహర్‌లాల్‌నెహ్రూ వర్ధంతి**

భారతదేశ మొట్టమొదటి ప్రధాని పండిట్ స్వర్గీయ జవహర్‌లాల్‌నెహ్రూ



వర్ధంతిని శనివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణతో పాటు గుంజ శ్రీనివాస్, ఐఎన్‌టియు జిల్లా అధ్యక్షుడు సోమయ్య, బిసి సంఘం నాయకులు వెంకటేష్‌గౌడ్, రవి, అజయ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంఇఓ బాలాజీనాయక్

<u>మిర్యాలగూడ రూరల్, మే 27 ప్రభాతవార్త</u>

జూన్ 12లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫాం అందించనున్నట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో శనివారం పాఠశాల బాధ్యులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ప్రతి విద్యార్థికి ఉచిత నోట్‌బుక్స్‌లు కూడా అందిస్తుందని, పాఠశాల పునఃప్రారంభం నాటికి విద్యార్థులకు చేరే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జూన్ మొదటివారంలో విద్యార్థులకు అంద జేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు శిరీష, సిబ్బంది నిరంజన్, నాగేందర్, గోవర్ధన్‌చారి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలీసెట్‌లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

<u>యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్,మే 27 ప్రభాతవార్త</u>







మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల పదిమంది విద్యార్థులు పాలీసెట్‌లో ఉత్తమ ర్యాంకులను సాధించి సత్తాచాటారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా పదివేల లోపు నలుగురు విద్యార్థులు ర్యాంక్‌లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 120 మార్కులకు గాను 95 మార్కులు సాధించి రాష్ట్రంలో ఎంపిసి విభాగంలో 1379 ర్యాంకు పొందిన బంటు సంతోష్, 92 మార్కులతో 1786 ర్యాంకు పొందిన కంటు శ్రీదేవి, 4952వ ర్యాంక్‌తో మల్లెబోయిన విజయలక్ష్మి, 5323వ ర్యాంకుతో మల్లెబోయిన నాగలక్ష్మి, 11617వ ర్యాంకుతో శీలం కావిక, 11744వ ర్యాంకుతో చిమట గణేష్, 15527వ ర్యాంకుతో గండెల నరేందర్, 16588వ ర్యాంకుతో గువ్వల రక్షిత, 20736వ ర్యాంకతో గోగుల చైతన్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు అభినందించారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీసేవలు

<u>మేళ్ళచెరువు మే 27 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, విష్ణుసహస్ర నామపారాయణము లు, అభిషేకములు, కుంకుమార్చనలు, సప్తహారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈకార్య క్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నెహ్రూ వర్ధంతి

<u>నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త</u>



నేరేడుచర్ల వాసవి వనితాక్లబ్ ఆధ్వర యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ గరిణె అరుణకుమారి ప్రసాద్‌ల మనుమరాలులక్ష్మిద్యుతిహాసిని పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద మజ్జిగ పంపిణీ చేసి రాజీవ్‌నగర్‌లోని అంగన్‌వాడీ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి మౌనం పాటించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కందిబండ వాసంతి,వనితా క్లబ్ అధ్యక్షురాలు వీరవెల్లి శ్రీలత, వాసవిక్లబ్ ప్రధాన కార్యదర్శి గజె జ్జల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్, మా జీ అధ్యక్షులు ఊట్కూరి నటరాజ్, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ, ఆశవర్కర్ సీత, ఏఎన్ఎం పుష్పావతి తదితరు లు పాల్గొన్నారు.

# నేడు ఎన్‌టిఆర్ శతజయంతిని జయప్రదం చేయండి

<u>నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త</u>

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు, ఆ ం ధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు శతజయంతిని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంజమూరి వెంకటయ్య, పాల్వాయి రమేష్, పొనుగోటి జంగారావులు శనివారం కోరారు. స్థానిక ప్రధాన కూడలివద్ద నిర్వహించే శతజయంతి కార్య క్రమానికి పట్టణ, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులుహాజరుకావాలని రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

<u>నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త</u>



బిజెపి పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి,బాల వెంకటేశ్వర్లు, పోకల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నేరేడుచర్లలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమ ంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో తొమ్మిది సంవత్సరాల పాలనలో సాధిం చిన విజయాలు, పథకాలను దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అత్యున్నత స్థానానికి చేసిన కృషిని తెలంగాణలో గడప గడపకు తెలియజేసి అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు జూన్ 1 నుండి జూన్ 30వరకు మండలంలో చేపట్టవలసిన కార్య క్రమాలను వివరించారు. ఈ కార్య క్రమంలో బిజెపి నాయకులు కర్ణం సత్యనారాయణ, ఉరిమళ్ల రామ్మూర్తి, నాగిరెడ్డి, దిద్దకుంట్ల విజయరెడ్డి, రాజేష్‌రెడ్డి, గొడ్డేటి పవన్, చింతలచెర్వు సతీష్, పర్సనబోయిన సత్యం, కాల్వ సై దులు, ఎడవెల్లి సైదిరెడ్డి,కాంపెల్లి నారాయణరెడ్డి, బకి 2రెడ్డి, రాంరెడ్డి, కొదమగుండ్ల మట్టయ్య, కటికోల ఆంజనే యులు, శ్రీకాంత్, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల ఆర్‌ఐగా నర్సయ్య

<u>నేరేడుచర్లటౌన్ మే 27 ప్రభాతవార్త</u>



నేరేడుచర్ల మండల రెవిన్యూ అధికారిగా సిహెచ్.నర్సయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ప్రవీణ్‌కుమార్ హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయానికి బదిలీ కాగా ఆర్డీవో ఆఫీస్‌లో పనిచేస్తున్న నర స య్య నేరేడుచర్లకు బదిలీకాగా పదవీ బాధ ్యతలు చేపట్టారు.

# మరోసారి మానవత్వం చాటిన శేపూరి రవీందర్

<u>చిట్యాల, మే 27 ప్రభాతవార్త</u>



మున్సిపాలిటీలోని ఇందిరనగర్‌కు చెందిన జోగు లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె దశదినకర్మకు బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ 50 కిలోల బియ్యం ఆమె కుటుంబ సభ్యులకు అందజేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు. బిజెపి చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి, చిట్యాల మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, నకిరేకల్ కిసాన్ మోర్చా కన్వీనర్ జిట్ట కృష్ణ, శివరాత్రి కొండలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ చిట్యాల మండల పార్టీ అధ్యక్షులుగా గ్యార శేఖర్ ఎన్నిక

<u>చిట్యాల, మే 27 ప్రభాతవార్త</u>



బహుజన సమాజ్ పార్టీ చిట్యాల మండల పార్టీ అధ్యక్షుడిగా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి గ్యార శేఖర్ ఎన్నికైనట్లు బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. నూతన బిఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం వస్తుందన్నారు. నాపై నమ్మకంతో నన్ను నియమించిన జిల్లా, నియోజకవర్గ ఇంచార్జి, నియోజకవర్గ అధ్యక్షులు, నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్,మే 27 ప్రభాతవార్త



మండలంలోని కురుమర్తి గ్రామానికి చెందిన చాగంటి సైదులు ఆకస్మికంగా మృతిచెందడంతో శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించారు. ఈసందర్భంగా చాగంటి సైదులు మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి కుటుంబసభ్యులను ఓదార్చి రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, కురుమర్తి మాజీ సర్పంచి బూరుగు శ్రీను,మాజీ ఎంపిటిసి దార బిక్షం, నాయకులు మిట్టపల్లి శివశంకర్, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణ, గోశిక అంజన్‌కుమార్, కానుగు శ్రీను తదితరులు ఉన్నారు.

## కెజిబివిలో మహిళా వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కట్టంగూర్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి) యందు ఖాళీగావున్న దే వాచ్‌మెన్ (మహిళా) పోస్టుకు అర్హులైన మహిళలను నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మేక నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కట్టంగూర్ మండలానికి చెందిన మహిళా అభ్యర్థినులు పదవ తరగతి ఉత్తీర్ణత పొంది, 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు అర్హులని, అర్హులైన వారు ఈనెల 28వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటల లోపు తమ తమ దరఖాస్తులను కెజిబివి కట్టంగూర్ యందు సమర్పించాలని ఎంఈఓ సూచించారు.

## నేడు కట్టంగూర్ మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్, మే 27 ప్రభాతవార్త



నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్‌లో పాల్గొననున్నట్లు బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్ వెల్లడించారు. ఈమేరకు ఆయన వివరాల తెలుపుతూ మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కట్టంగూర్‌లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు హాజరుకావాల్సిందిగా జనార్ధన్‌గౌడ్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూకు ఘన నివాళులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం నెహ్రూ చిత్రపటానికి శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం భారతదేశానికి నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాల కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అందెమారుతి, ఇల్లెందుల రాజు, బోగ వివేకానందు, పూస శ్రీనివాస్, ఖడ్గం రాజు, ప్రవీణ్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందు బిజెపి ధర్నా

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా చేసి తహశీల్దార్ కె. రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... ఆరుగాలం కష్టపడి పండిస్తే ఆకాల వర్షాలతో కొంత నష్టం జరిగితే మిగిలిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో దాదాపు నెలన్నర రోజులుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయక రైతులు పడిగాపులు కాస్తున్నారని, మరో పక్క క్వింటాల్ కు 5 నుండి 8 కిలోల తరుగు పేరుతో దోపిడి చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆరోపించారు. ఇప్పటికైనా రోహిణి కార్తె ప్రారంభమైనందున రైతులు దుక్కులు పోతరం చేసుకోవాలి కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎలాంటి తరుగు కటింగ్ లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కల మహేందర్, కొత్త వెంకట్ రెడ్డి, నర్సింహా చారి, ఆది సతీష్, కేసిరెడ్డి సునీత, గొడుగు బిక్షపతి, తూడి రాజేందర్, బోడకుంట సతీష్, సురేష్, శ్రీనివాస్, మల్లయ్య, మధునయ్య, నీర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కల్వకుంట్లపై అర్థరహిత ఆరోపణలు మానుకోవాలి

### -బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు అరిసె మురళి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై అర్థ రహిత ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణాధ్యక్షుడు అరిసె మురళి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ పూటకో పార్టీ మార్చే కొందరు బిజెపి నాయకులు మా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై అనవసరంగా చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. సుమారు గత నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా స్థానిక ప్రజలకు సేవ చేస్తు న్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిజెపి నాయ కులు ఇలాంటి చౌకబారు విమ ర్శలకు పాల్ప డుతున్నా రాని ఆరో పించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే ఇక్కడి ప్రజలకు ఎనలేని సేవ చేస్తున్నారాని గుర్తుకు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమం నిరంతరం కొనసాగిస్తున్నారాని తెలిపారు. అలాంటి కోరుట్ల ఎమ్మెల్యేపై ఇష్టం వచ్చి నట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చ రించారు. ఎప్పుడు చూసిన మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా బిజెపి నాయకులు ప్రయత్ని స్తున్నా రాని, త్వరలోనే బిజెపికి తగిన గుణపాఠం చెబుతా రాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ఎస్సి సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్, బిఆర్ఎస్ నాయకులు మేకల నరేష్, కారం రాజు, బూరం విశ్వాస్,పాల్గొన్నారు.

## 5వ వార్డులో ఆర్ఆర్ఆర్‌పై మున్సిపల్ కమీషనర్ సమావేశం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ లంక గంగాధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ శనివారం ప్రజలతో ఆర్ఆర్ఆర్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈమేరకు పరిసరాల బాగు కోసం తీసుకోవాల్సి న చర్యలతో పాటు చేపట్టాల్సి న బాధ్యతలను సూచించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో రెడ్యూస్ రియూస్ రీసైకిల్‌కు సంబంధించిన సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొడి చెత్తకు సంబంధించిన అన్ని రకాలుగా వినియోగించిన దుస్తులు పాతవి, బట్టలు, దుప్పట్లు పేపర్ పుస్తకాలు ఇట్టి సెంటర్‌కు అప్పగించాలని తెలిపారు. పొడి చెత్తలో సేకరించిన వస్తువులను ప్రజల నుండి సేకరించిన తర్వాత మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో ఉంచబడునని ఎవరైనా పేదలు అవసరమైన దుప్పట్లు, పుస్తకాలు, బట్టలు తీసుకెళ్ళవచ్చని తెలిపారు. పనికిరాని పాత వస్తువులు ప్రజలు ట్రిబుల్ ఆర్ సెంటర్‌కు అప్పగించినచో వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు అందజేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సిఓ గంగారాణి, జ్యోతి వార్డు ఆఫీసర్ అనిల్, ఆర్పిలు, ప్రజలు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు దిశానిర్దేశాలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లాపూర్ ఎంపిడిఓ సమావేశ మందిరంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మెట్‌పల్లి మండలంలోని బూత్ స్థాయి అధికారులకు ఓటర్ల జాబితాలో సవరణలపై శనివారం దిశా నిర్దేశం జారీ చేశారు. ఓటరు జాబితాలో కొత్తగా నమోదు ఏ విధంగా చేయాలో, ఎవరిని తొలగించాలో వంటి విషయాలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్ , ఎంపిడిఓ, గిర్దావర్స్, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ ప్రారంభించిన మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మి కుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో శనివారం జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు బోర్ మోటార్ ను ప్రారం భించారు. ఎండాకాలం దృష్ట్యా మహిళలకు నీటి సమస్య ఉండకూడదని బోర్ మోటార్ అవసరమని స్థానిక కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న లు మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి కి తెలుపగా తక్షణమే స్పందించి మోటార్ ఫిట్ చేపించి శనివారం మోటార్ ప్రారంభించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, కౌన్సిలర్లు మారేపల్లి బిక్షపతి, బొంగోని వీరన్న, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 1,2వ వార్డులో డ్రైనేజీలు, రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం పరిశుభ్రం చేయించి వార్డులో పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు రోడ్డు డ్రైన్ సమస్యలు ఉన్నాయని తెలుపగా మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సానుకూలంగా స్పందించి అతి త్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించాలి

**- ఎంపీ సోయంబాపురావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ మండలంలోని యాపల్‌గూడ గ్రామ వద్ద రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ భూముల విషయంలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం భారతీయ జనతా పార్టీ సహించదని ఎంపీ సోయం బాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోయంబాపురావు మాట్లాడారు. రైతులను మోసం చేసి మాయమాటలు చెప్పి తీసుకున్న భూములను వెంటనే తిరిగి ఇచ్చేయాలన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ ఈవిషయమై రైతులకు సానుకూలంగా ఉత్తర్వులు జారీ చేశారని, కానీ అది అమలు కాకముందే వారిబదిలీ అయ్యిందని, రైతుల జీవితాలతో ఆడుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న వెంటనే రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను ప్రారంభించాలి లేదా రైతులకు వారి భూములను తిరిగి ఇవ్వాలని అన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడారు. దాదాపు 800 ఎకరాలు సున్నపు రాయి ముడి పదార్థాలు గల భూముల నున ఈ ఫార్యక్టరీకి లీజుగా కేంద్రం ఇచ్చింది. 150 ఎకరాల భూములను రైతుల వద్ద నుంచి తీసుకొని వారికి ఉద్యోగాలు వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాము, ఉపాధిని కల్పిస్తాము అని మాయ మాటలు చెప్పి 40లక్షల విలువైన భూములను అతి తక్కువ ధరకు కేవలం 9లక్షలకు మాత్రమే భూములను కొనుగోలు చేశారన్నారు. తమ స్వార్థం కోసం వారి వాటాలు కుదరక సిమెంట్ ఫ్యాక్టరీ పనులను తుంగలోకి తొక్కేశారన్నారు. ఈసమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయ్ సర్వీస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా మంచిర్యాల మండల తాహసిల్దార్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో టిఎన్జీవో ఫంక్షన్‌హాల్ రక్తదాన శిబిరాన్ని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని తహసిల్దారుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఇట్టి రక్తాన్ని మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారు సేకరంచి తలసేమియా వ్యాధిగ్రస్తులకు, కిడ్నీ డయాలసిస్ బాధితులకు, గర్భిణి స్త్రీలకు ఉపయోగిస్తారని అన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని అభినందించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూన్ నాయక్ చేతుల మీదుగా జైపూర్ మండల తహసిల్దార్ రాజేశ్వ ర్‌ని ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో వేణు, మంచిర్యాల తహసిల్దార్ రాజేశ్వర్, ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ ఈ.కిషన్, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావు దేశ్‌పాండే, ట్రస్మా జిల్లా కార్యదర్శి ఎల్.కృష్ణా, ట్రస్మా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.తిరుపతి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా వైస్ చైర్మన్ చందూరు మహేందర్, జిల్లా కోశాధికారి పడాల రవీందర్, మంచిర్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మేనెజ్‌మెంట్ కమిటీ సభ్యులు వి.మధుసూదన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, ఎడ్ల కిషన్, వైద్యులు డాక్టర్ అభినవ్, రమేష్ తలసేమియా వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, తహసిల్దార్ సిబ్బంది, రేషన్ డిలర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** ఆలయాల అభివృద్ధి, దేవాదాయ భూముల సంరక్షణతో పాటు ఆలయాలకు వచ్చే భక్తులు సంతృప్తి చేందేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆలయ భూముల సంరక్షణ, దూప,దీప నైవేద్యం, కామన్‌గుడ్ ఫండ్, ప్రత్యేక అభివృద్ధి నిధులపై సమావేశంలో చర్చించారు. కొత్తగా చేపట్టిన దూప దీప నైవేద్యం పథకం వర్తింపు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామన్‌గుడ్ ఫండ్ నిధుల ద్వారా చేపట్టిన ఆలయాల అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను దేవాదాయశాఖ తరపున ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ ఆలయంలోనూ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా దేవాదాయశాఖ నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలను కమీషనర్ అనిల్ కుమార్ వివరించారు.

**- దేవాదాయ భూములను కబ్జానుంచి విడిపిస్తాం**

దేవాదాయశాఖ భూముల లీజ్ రెంట్లు, భూ రికార్డుల ప్రక్షాళన, ఆలయ భూముల వేలం ప్రక్రియలో పారదర్శకత, ఆయా ఆలయాల పరిసరాల్లోని భూములు, స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని అధికారులతో చర్చించారు. అన్యాక్రాంతమైన దేవాదాయశాఖకు చెందిన భూములను తిరిగి రాబట్టే విషయంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా దశలవారీగా ఇప్పటి వరకు 6002 ఎకరాలను తిరిగి స్వాధీనం చేసినట్లు పేర్కొన్నారు. ఆలయ భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో ఆక్రమణదారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని కోర్టుల ముందుంచాలన్నారు. భూముల విషయంలో కోర్టు కేసుల ప్రగతి ఎలా ఉందనే విషయంపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు.

**- భద్రాద్రి ఆలయ భూముల సంరక్షణకు చర్యలు**

ఆంధ్రప్రదేశ్‌లోని పురుషోత్తపట్నంలో ఉన్న భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర ఆలయ భూముల సంరక్షనకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. రామయ్య భూముల సంరక్షణకు ఏపీ ప్రభుత్వం సహకరించాలని మంత్రి కోరారు.

**- బాధ్యతాయుతంగా పనిచేయాలి**

భక్తుల విశ్వాసాలతో ముడిపడి ఉండే దేవాదాయశాఖపై లేనిపోని అబద్దాలతో బురద జల్లేందుకు ప్రతిపక్షాలు కాచుకు కూర్చున్నాయని, ఏ చిన్న పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతగా పనిచేయాలని ఎండోమెంట్ అధికారులను ఆదేశించారు. ఆలయాల ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికే కేటాయిస్తున్నామని, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా ప్రభుత్వమే ప్రధాన ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.

**- యాదాద్రిలో భక్తులకు వసతులు కల్పించాలి**

భక్తులు క్యూలైన్‌లో ఎక్కువ సమయం వేచి ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్లు ఆలయ ప్రాంగణంలో వేచి ఉన్న అన్ని సమయాలలో భక్తులకు మంచినీరు అందించాలని మంత్రి సూచించారు. అదేవిధంగా భక్తులు ఎండవేడిమి నుంచి సేద తీరేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వసతుల కల్పనలో ఆలస్యం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ కమీషనర్ అనీల్‌కుమార్, అదనపు కమీషనర్లు జ్యోతి, కృష్ణవేణి, డిప్యూటీ కమీషనర్లు అసిస్టెంట్ కమీషనర్లు, స్తపతి వల్లినాయగం, ఈఈ,డిఈలు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వమే లక్ష్యంగా

# కార్యకర్తలు కృషి చేయాలి

**- మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బీజేపీ నేత, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్‌లో నిర్వహించిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తనవిగా ప్రచారం చేస్తోందని, వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీతో రాష్ట్రంలో, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, నాయకులు, కార్యకర్తలు బీజేపీని గెలిపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటి నుంచే పూర్తి స్థాయిలో బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తూ నాయకులతో ఉత్సహం నింపాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆరేళ్లి రాజలింగు, జడ్పీటీసీ పుష్పలత, సిరికొండ జడ్పీటీసీ రఘురామ్, సిరికొండ ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు, సీనియర్ నాయకులు సిడాం భీంరావు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మరప రాజు, స్వచ్ఛ భారతన జిల్లా కన్వీనర్ షేకావత్ దీపక్‌సింగ్ పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ భవన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) సముదాయం భవనం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రారంభానికి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్లు డి.మధుసూదన్ నాయక్, బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, వివిధ సేవల నిమిత్తం కలెక్టరేటుకు వచ్చే ప్రజలు వేచి ఉండే ప్రాంతాలు, భవన ఆవరణ, సమావేశ మందిరం పనులను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సేవలన్ని ఒకే చోట అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణాలలో భాగంగా జిల్లాలో చేపట్టిన కలెక్టరేట్ పనులను వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని, అంతర్గత రహదారులు, గ్రీన్ కారిడార్, మురుగు కాలువల వ్యవస్థ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా త్వరతిగతిన పూర్తి చేయాలని తెలిపారు. సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయం ద్వారా జిల్లా శాఖల కార్యాలయాలు ఒకే చోట ఉండటంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా అందుతాయని, కార్యాలయాలకు తిరిగే అవస్థలు తొలగుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రతి రోజు పనులను పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మంల అధికారి దాసరి వేణు, ఎ.సి.పి తిరుపతి రెడ్డి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, నస్పూర్ తహసిల్దార్ జ్యోతి, నస్పూర్ మున్సిపల్ కమిషనర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంపై

# రైతులు దృష్టిసారించాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లో ఘన జీవామృతంతో చీడపీడలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సారంగా పూర్ మండల కేంద్రం లోని ఎంపిపి కార్యాలయ ఆవరణలో ఘన జీవామృతం తయారుచేసే విధానంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రియ



ఎరువుల సాగులో పంటలకు, కూరగాయల పెంపకంలో ఆవుపేడ, ఆవుమూత్రం, బెల్లం, శెనగపిండితో తయారు చేసిన ఘన జీవామృతం తయారు చేయవచ్చని అన్నారు. రసాయన ఎరువుల వాడకం వలన కలిగే నష్టాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహిపాల్‌రెడ్డి, జడ్పిటిసి రాజేశ్వర్‌రెడ్డి, డిఆర్డీవో పిడి విజయలక్ష్మి, ఎంపి డివో సరోజ, తహసిల్దార్ సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కార్యకర్తలపై దాడి చేసిన మోతె ఎస్ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు

మోతె, మే 27, ప్రభాతవార్త: సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులుపై మహిళలపై దాడి చేసిన మోతె ఎస్ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మోతె పోలీస్ స్టేషన్ ముందు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు వేరువేరుగా దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోతె మండలం విభలాపురం, అప్పన్నగూడెం గ్రామాల్లో నిర్మించిన డబల్‌బెడ్ రూం ఇళ్లను అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి ఇచ్చారని అన్నారు. ఈ విషయమై అనేక సార్లు జిల్లా కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి, వినతిపత్రం సమర్పించినప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిదులు కుమ్ముక్కై అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. విబలాపురం గ్రామంలో డబల్‌బెడ్ రూం ఇండ్ల దగ్గర శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సబ్యులు మట్టిపెల్లి సైదులు, మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డితో పాటు మహిళా కార్యకర్తలపై మోతె ఎస్ఐ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కేసులకు సీపీఎం కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తక్షణమే కలగజేసుకొని అర్హులకు డబల్‌బెడ్ రూంలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా వివిధ రూపాల్లో పేదలు ఆందోళన చేస్తున్న ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అర్హులైన పేదలందరికీ డబల్‌బెడ్ రూం ఇల్లు దక్కేంతవరకు సీపీఎం పార్టీ పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ వీర రాఘవులు మాట్లాడుతూ వెంటనే విచారణ చేసి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించి వివిధ డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ సోమవంగా సూరయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు సీపీఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, కుంచం గోపయ్య, నాయకులు వెలుగు మదు, సోమగాని మల్లయ్య, ములుకూరి సాగర్‌రెడ్డి, నాయకులు బోర్రాజు ఎల్లయ్య, కంకణాల శ్రీను, కాశబోయిన వీరమ్మ, తురక రమేష్, బాపనపల్లి నాగయ్య, తురక రమేష్, పులిగుజ్జు ఉప్పమ్మ, పొడపంగి సింధు, పేరుమల్ల నాగమణి, కల్లెపల్లి సుగుణమ్మ, సంద్ర రమణ తదితరులు పాల్గొన్నారు.



## అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజావాణి రద్దు
### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



సూర్యాపేట, మే 27, ప్రభాతవార్త: జిల్లాలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా ప్రజావాణికి వచ్చే ప్రజల ఆరోగ్య దృష్ట్యా సోమవారం 29/05/2023 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించగలరని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## హత్య కేసులో ముగ్గురు నిందితులకు రిమాండ్



గుర్రంపోడ్, మే27, ప్రభాతవార్త: ప్రేమ వ్యవహారంలో కుటుంబ సభ్యుల చేతిలో యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి నల్లగొండ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు దేవరకొండ డీఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్రంపోడ్ మండల కొప్పోలు గ్రామంలో గురువారం జరిగిన హత్య కేసు వివరాలను ఆయన తెలిపారు. కట్టంగూర్ మండలం దుగినవెల్లి గ్రామానికి చెందిన బొద్దు సంతోష్ నల్లగొండ ఇంటర్ చదవుతున్న కొప్పోలు గ్రామానికి చెందిన గాయత్రితో గతంలో ప్రేమ వ్యవహారం సాగింది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో పోలీస్ స్టేషన్‌లో సంతోష్‌పై ఫిర్యాదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ పిల్లలు ఒకరి జోలికి ఒకరు రాకుండా చూసుకోవాలని గాయత్రి యువకుడి తల్లిదండ్రుల మధ్య పంచాయితీలో అంగీకారం కుదిరింది. కాగా గురువారం సంతోషం చండూరు మండలంలోని ఉడతలపల్లి గ్రామంలో రామాలయ వార్షికోత్సవానికి మేనమామ ఇంటికి వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం సమయంలో కొప్పోలు గ్రామంలోని గాయత్రి ఇంటికి సంతోష్ వచ్చి మాట్లాడుతుండగా గాయత్రి తండ్రి ఆవుల మల్లయ్య, ఆవుల నగేష్, నాయనమ్మ ఆవుల రాములమ్మ ఆగ్రహానికి గురై సంతోష్‌ను ఇంట్లో నుండి బయటకి ఈడ్చుకొచ్చి రోకటిబండతో తలపై కాళ్ళపై చేతులపై ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో సంతోష్ అక్కడికక్కడే మరణించాడని ప్రాథమిక విచారణలో తెలినట్లు డీఎస్పి తెలిపారు. ఇట్టి విషయం తెలుసుకున్న డీఎస్పి కొండమల్లేపల్లి సిఐ శ్రీనివాసులు, ఎస్సై శివప్రసాద్ సంఘటన స్థలానికి చెరుకొని విచారణ చేపట్టి నిందుతులపై హత్య నేరం కింద క్రైమ్ నెంబర్ 68/2023 యు/ఎస్302 ఆ/34ఐపిసి కింద కేసు నమోదు చేసి నిందితులను నల్లగొండ కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ శ్రీనివాసులు, గుర్రంపోడ్ ఎస్సై శివప్రసాద్, గుడిపల్లి ఎస్సై రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పథకంతో పేదలకు కార్పొరేట్ వైద్యం : ఎమ్మెల్యే బొల్లం

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం



చిలుకూరు, మే 27 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయనిధి పథకంతో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందుతుందని కోదాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. 73 మంది లబ్ధిధారులకు 73 లక్షల 8వేల 465 రూపాయల విలువ గల చెక్కులతో పాటు సిఎం సహాయనిధి పథకం ద్వారా14 మందికి 73లక్షల8వేల 465 రూపాయలను అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు పేద ప్రజలకు వరంగా మారిందని ఆయన తెలిపారు. ఈ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాలలో వెలుగులు నింపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి పాలన దేశానికే ఆదర్శం అని సంక్షేమ పథకాల పితామహుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ రాజేశ్వరి, ఎంపిడివో ఈదయ్య, డిసిసిబి డైరెక్టర్ కొండా సైదయ్య, పశుగణాభివృద్ది ఉమ్మడి జిల్లా డైరెక్టర్ కస్తూరి నర్సయ్య, జడ్పీకోఆప్షన్ జానీమియా, సొసైటీ చైర్మన్ అల్సకాని జనార్ధన్, బాషం సైదులు, రైతు సమన్వయ సమితి అద్యక్షులు దొడ్డా సురేష్, నలబోలు శ్రీనివాసరెడ్డి, దీరావత్ సైదులు, నాగయ్య, తేజావత్ శంఖర్, పాషా, నెల్లూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతికి నిరాకరిస్తున్న మిల్లర్లు

మొదటి పేజీ తరువాయి

దీనికి అంతటికి ప్రధాన కారణం దిగుమతి కోసం కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వెళ్లిన ధాన్యం బస్తాలు సకాలంలో దిగుమతికి నోచుకోకుండా మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెట్టడమే. మిల్లర్లు రైతులకు శఠగోపం పెడుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ సమస్య నుంచి వ్యవసాయ రైతాంగాన్ని ఘట్టెక్కించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సిన జిల్లా అధికార యంత్రంగా సైతం ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్లు కనిపిస్తుందని వ్యవసాయ రైతంగం దుమ్మెత్తి పోస్తున్నారు. గుండాల మండలంలోని వస్తా కొండూరు, పెద్ద పడిశాల, తురకలశాపురం, గుండాల, సుద్దాల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు బస్తాలు రవాణాకు నోచుకోక రోజుల తరబడి నుండి వేలాది ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లోనే పేరుకు పోతున్నాయి. గత వారం రోజులుగా నిప్పుల కొలిమిలా ఎండలు కొడుతుండడంతో తూకం వేసిన బస్తాల పేలల్లె ఎండిపోతున్నాయి. బరువులో భారీ వ్యత్యాసం వచ్చే ప్రమాదం దాపరించింది. ఫలితంగా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎక్కడ తూకాల్లో తేడా వచ్చితే తాము రైతుల నుంచి ఎన్ని విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని తీవ్రవ భయాందోళన గురవుతున్నారు. ధాన్యాన్ని మిల్లరలకు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ సైతం రోజుల తరబడి మిల్లుల వద్దనే లారీలు ఆగిపోతుండటంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలోనని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. నిత్యము రైతుల నుంచి స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిళ్లు ఎదుర్కొంటుండడంతో గత్యంతరం లేక ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. ఇంతటి సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న వ్యవసాయ రైతంగం ఎదుర్కొంటున్న గోసను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధి నేరుగా జిల్లా అధికారులకు విన్నవించుకున్న సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఫలితంగా అన్నదాతల గోడు అగమ్య గోచరంగా తయారైంది. ఇదేమిటని పలుపురు రైతులు మిల్లుల యజమానులతో గొడవకు దిగి తమ ధాన్యం మంచిగా ఉన్నప్పటికీ ఎందుకు దిగుమతి చేసుకోవడం లేదంటూ నిలదీస్తే పొంతనలేని సమాధానం చెబుతూ దాటవేస్తున్నారు. మరి కొంతమంది మిల్లర్లు తమ టార్గెట్ ఇప్పటికే పూర్తయిందని, బస్తా కూడా తాము దింపుకోలేమని తెల్చి చెబుతుండడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. జిల్లా అధికార యంత్రంగా సైతం కల్లాలో పేరుకుపోయిన ధాన్యం బస్తాలను సకాలంలో ఎగుమతి చేసేలా ప్రత్యామ్నాయ చర్యలకు పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బస్వాపూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ మంజూరు
### లప్పనాయక్ తండలో నివాసాలు కోల్పోయిన వారికి రూ.28కోట్ల 10 లక్షలు మంజూరు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త : బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో యాదగిరిగుట్ట మండలంలోని లప్పనాయక్ తండ, జంగంపల్లి, రెవెన్యూ గ్రామాల్లో భూములు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ప్రభుత్వం నుంచి మంజూరు అయినట్లు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి తెలిపారు. మంజూరు వివరాలు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద సర్వే నెంబర్ 294 దాతర్‌పల్లి రెవెన్యూ విలేజ్‌కి, జంగంపల్లి రెవెన్యూ విలేజ్‌కి సంబంధించి ఇక్కడ నుండి అధికారులు పంపిన ఎస్టిమేషన్ ప్రకారం నివాసాలు కోల్పోయిన వారికి నివాసాల నిర్మాణం కోసం ప్రతిపాదన ప్రభుత్వానికి అందిన విధంగా రూ.28కోట్ల 10లక్షల మంజూరు అయినట్లు తెలిపారు. ఇందులో నివాసాలు కోల్పోయిన వారికి దాతర్పల్లి రెవెన్యూ విలేజ్‌లో సర్వే నెంబర్ 294లో కొంత ప్రాంతాన్ని కేటాయిస్తూ అక్కడ డిటిసిపి లేఔట్ ప్రకారం డెవలప్మెంట్ చేసి ఇంటర్నల్ రోడ్లు, కాలనీ నిర్మాణం చేసేలా లేఔట్ చేసి అక్కడ డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, వాటర్ ట్యాంక్ నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ డెవలప్మెంట్ చేయడానికి వెంటనే దీనికి సంబంధించి టెండర్లు పిలుస్తామని టెండర్ పొందిన వారికి లేఔట్ పనులు అప్పగిస్తామని తెలిపారు.

# గ్రంథాలయాలను ఆధునీకరించి సొంత భవనాలను నిర్మిస్తాం

## -జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్



**భువనగిరి, ప్రభాతవార్త ::**

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రంధాలయాలను ఆధునీకరించి సొంత భవనాల లేని మండలాలలో దాల సహకారంతో భవనాలను నిర్మిస్తామని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ తెలిపారు. శనివారం జరిగిన గ్రంధాలయ పాలక మండలి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ .. గ్రంధాలయాలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటిని దశల వారీగా పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. రామన్నపేట ఆలేరు శాఖ గ్రంధాలయ భవనాలను మరమ్మత్తులు చేయనున్నట్లు గుండాల శాఖ గ్రంధాలయానికి నూతన భవన నిర్మాణానికి త్వరలో ప్రారంభిస్తామని చైర్మన్ తెలిపారు. వివిధ రకాల ఉద్యోగ పరీక్షలకు ప్రిపరేషన్ అయ్యే విద్యార్థుల కోసం ప్రతి గ్రంధాలయంలో వారికి కావాల్సి న పుస్తకాలను అందుబాటులో ఉంచుతున్నా మన్నారు. తమ గ్రంధాలయంలో ప్రిపరేషన్ అయ్యే ప్రతి విద్యార్థి, అభ్యర్థి ఉద్యోగాలు సాధించాలనేది తమ ఆకాంక్ష అన్నారు. జిల్లా గ్రంధాలయానికి నిత్యం 150 నుండి 200 మంది విద్యార్థులు వచ్చి ప్రిపరేషన్ నిమజ్జనం అవుతారని డాక్టర్ అమరేందర్ అన్నారు. నూతనంగా నిర్మించుకున్న జిల్లా గ్రంధాలయ భవనం రూ.2కోట్లతో నిర్మాణం జరిగిందని కోటి రూపాయల ప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్ కాగా మరో కోటి రూపాయలు రాజా రామ్మోహన్‌రావు గ్రంధాలయ ఆల్ ఇండియా సంస్థ ద్వారా అప్పుగా తీసుకుని నిర్మాణం చేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఎమ్మెల్యే నిధుల నుండి పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇచ్చిన రూ.27 లక్షల వ్యయంతో గ్రంధాలయం చుట్టూ ప్రహారీ గోడను నిర్మించనున్నట్లు అదే విధంగా కంప్యూటర్లు తెప్పించి జిల్లా గ్రంధాలయంలో ఉన్న వివిధ రకాల పుస్తకాల వివరాలను కంప్యూటర్లో పొందు పరిచి పాఠకుల సౌకర్యం కోసం వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 2023 -2024 సంవత్సరం వివిధ పద్దుల కింద 25 అంశాలను ప్రవేశపెట్టగా బడ్జెట్‌ను ఖర్చు చేయుటకు సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్ వయోజన విద్య, జిల్లా ఉపసంచాలకులు మమత, జిల్లా విద్యాశాఖ జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు, లైబ్రేరియన్ టీ.మధుసూదన్‌రెడ్డి గ్రంధాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు తరలివెళ్ళిన క్రీడాకారులు







## జెండా ఊపి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ పమేలా సత్పతి

**భువనగిరి, ప్రభాతవార్త :**

రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్ టోర్నమెంట్ పోటీలకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పాల్గొనడానికి ఎంపిక కాబడిన క్రీడాకారులను బస్సు లలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జెండా ఊపి పంపించారు. ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఎంపికైన 85 మంది పురుషులు, 35 మంది మహిళ క్రీడాకారులు మొత్తం 138 మంది క్రీడాకారులను, 11 కోచ్ మేనేజర్‌లను ముగ్గురు లైజనింగ్ ఆఫీసర్‌లను మూడు బస్సులలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి హైద్రాబాద్‌కు బయలు దేరారు. జింఖానా గ్రౌండ్స్ లాల్ బహదూర్ స్టేడియం గచ్చిబౌలి స్టేడియం కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగే పోటీలకు పంపించారు. ఈ పోటీలలో ఉత్తమంగా రాణించి యాదాద్రి భువనగిరి జిల్లాకు పథకాలు తీసుకురావాలని జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి, సెక్టోరియల్ ఆఫీసర్ అండాలు, సెక్రటరి స్టాలిన్‌బాబు, పీడీలు బాలకృష్ణ, పీఈటీలు నరసింహా, మధుసూదన్, గోపాల్, సునీత, భావన, ఉష, కేసు నాగులు, ఆఫీసు సిబ్బంది సిలివేరు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రుతుక్రమం పట్ల సంపూర్ణ అవగాహనతో ఉండాలి

## : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో పిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ రుతుక్రమ పరిశుభ్రత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మహిళలతో ముచ్చటించారు. అనంతరం జరిగిన వేడుకల్లో రుతుక్రమంపై మహిళలకు అవగాహన కల్పించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన 800 మంది మహిళలకు రీతూ షా





అవగాహన కల్పించారు. మహిళల కోసం సమకూర్చిన 800 శానిటరీ ప్యాడ్స్, రంఎడు మోబైల్ టాయిలెట్స్, శానిటరీ ప్యాడ్స్, వెండింగ్ మెషిన్, ఇన ్సినరేటర్( శానిటరీ ప్యాడ్స్ బర్నింగ్ మెషిన్)ని జిల్లా కలెక్టర్ గ్రామ ప్రజలకు అందజేశారు. అనంతరం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందచర్భంగా ఎఫ్ఎల్ఓ సభ్యురాలు సీతారెడ్డి మాట్లాడుతూ శానిటరీ ప్యాడ్స్‌ను సురక్షితంగా పారవేయడం ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ పారవేయబడిన శానిటరీ ప్యాడ్‌లు భూమిలోకి కుళ్లిపోవడానికి 500 సం.రాలు పడుతుందన్నారు. డా॥శ్వేతా అగర్వాల్ బహిష్టు పరిశుభ్రత, శారీరక ఆరోగ్యం గురించి వివరించారు. మధ్య వయస్కులైన మహిళలు కనీసం ఏడాదిలో ఒక్కసారైనా క్యాన్సర్ కోసం రొమ్ము పరీక్షలకు వెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సామల భాస్కర్ తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణాలకు విరాళాలు అందజేత

## -బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ పాండు రంగారెడ్డి

**పెద్దవూర, మే 27 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని చింతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి, బాసోని బావితండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి రూ.50వేల చొప్పున మొత్తం లక్ష రూపాయలను, అలాగే మండలంలోని నాయినవానికుంట గ్రామంలో ఈనెల 29వ తేదీన జరిగే యాదవుల ఆరాధ్య దైవం శ్రీ గంగమ్మతల్లి జాతర సందర్భంగా ఆ గ్రామవాడి బిఆర్ఎస్ మండల నాయకులు వినయ్‌రెడ్డి ఆభ్యర్థన మేరకు రూ.30వేలను బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలన్నారు. దైవభక్తితోనే మానసిక ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో తన పౌండేషన్ పేరుతో నిరుపేద కుటుంబాలకు ఆసరగా ఉండేందుకు ఈపౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పాండు రంగారెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపిపి చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, స్థానిక ఎంపిటిసి పులిమాల కృష్ణారావు, తిరుమలగిరి మండల వైస్ ఎంపిపి ఎడవెలి దిలీప్‌రెడ్డి, సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, నరేష్‌నాయక్, శంకర్, జ్యోతి, రామకృష్ణనాయక్, ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, నాయకులు బిఆర్ఎస్ మండల నాయకులు వినయ్‌రెడ్డి, శ్రీను, నడ్డి లక్ష్మయ్య, సాయిరెడ్డి, శ్రీనివాసచారి, నడ్డి సత్యం, రవినాయక్, హైమద్‌ఆలీ, వెల్లం వెంకట్‌రెడ్డి, యూత్ నాయకులు అనిల్, సైదులు, రవీందర్, మహేష్, రమేష్, డైమండ్ బ్రదర్స్, ముస్తప్ప, సైదావలీ, బుర్రి రాంరెడ్డి, తిక్కనబోయిన వెంకన్న, కరీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతానికి గురైన కూరగాయల మార్కెట్ యార్డు

**చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ యార్డులో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై నాలుగు చిన్న కూరగాయల దుకాణాలు దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు కూరగాయాల మార్కెట్ యార్డును సందర్శించి దగ్ధమైన షాపుల నిర్వాహకులు పాశం సావిత్రమ్మ, పాశం వెంకటమ్మ, పాశం లక్ష్మమ్మ, పాశం అండాలుల నుంచి జరిగిన అగ్ని ప్రమాద విషయాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ మేరకు షాపుల నిర్వాహకులు పోలీసులకు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

# చౌటుప్పల్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి ఘన స్వాగతం

**చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త**



బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ చౌటుప్పల్ మీదుగా ఖమ్మం వెల్తున్న సందర్బంగా చౌటుప్పల్‌లో బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో బిజెపి నాయుడి శుభ కార్యంలో పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా పర్యటనకు వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో గుజ్జుల సురేందర్‌రెడ్డి, దూడల భిక్షం, వెంకటేశం, జంగయ్య, భిక్షమాచారి, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ, రాధారపు సత్తయ్య, వనం ధనుంజయ్య, కాసుల వెంకటేశం, లగ్గోని పాండు, దిండు భాస్కర్, మునగాల రాజశేఖర్‌రెడ్డి, పబ్బు వంశీ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, చింతపల్లి వినయ్‌రెడ్డి, బాతరాజు లింగస్వామి, నరహరి, బొడిగె శివ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామానికి చెందిన బంటు వెంకయ్య నిన్న రాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన చిట్యాల మండలంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న జక్కర్తి శ్రీనివాసులు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.10 వేలను శ్రీనివాస్ తల్లి జయమ్మ, సర్పంచు పాపయ్యల ద్వారా అందజేశారు.

# ఇసుక తరలించడానికి లారీలు ఉంటాయి

## ఇసుక తరలించడానికి లారీలు ఉంటాయి

*నూతనకల్ 27 ప్రభాతవార్త*



ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతను తీర్చి వెంటనే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం పండించడానికి నాలుగు నెలల సమయం పడితే రైతులు అమ్ముకోవడానికి సుమారు రెండు నెలల సమయం పడుతుందని ప్రజాప్రతినిధులు ఇసుకను అక్రమంగా తరలించేందుకు లారీల కొరత ఏర్పడడం లేదని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఏలా ఏర్పడుతుందని అన్నారు. లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించి ధాన్యపు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పడమే తప్ప కొనుగోలులో నిర్యక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ధాన్యం నాణ్యత పేరుతో ఏ గ్రేడ్ బదులు సగానికి పైన రైతులకు బి గ్రేడ్ వర్తింపజేస్తున్నారని ఈ విధంగా రైతులను మోసం చేస్తున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ధాన్యాన్ని లారీలకు ఎత్తే ముందే రైతుల వద్ద తరుగును రైతులే భరించాలని ఒప్పందం తీసుకున్న అనంతరమే కేంద్రం నుండి ధాన్యాన్ని తరలిస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయని ఈ విషయాన్ని ఉన్నతాధికారులు గమనించి కొనుగోలులో జరుగుతున్న తీరును పరిశీలించి అరికట్టాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక దళిత బిడ్డ అయి ఉండి దళితులను అసభ్యకరంగా దూషించడం సరికాదని రాజకీయ నాయకులను కులాల పేరుతో దూషించిన ఎమ్మెల్యే కిషోర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో స్థానికులకే నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఇరుగు శ్రీనును పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల నాగన్న యాదవ్, మండల అధ్యక్షుడు ముత్యం రవిగౌడ్, సాంబయ్యనాయుడు, వెలుగు అంజయ్య, సంద వెంకన్న, గాజుల సురేందర్, రవి, ఏపూరి యాకన్న, చింతకుంట్ల పరమేష్, దీలిప్‌నాయుడు, మహేష్, ప్రేమ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హమాలీలకు మజ్జిగ పంపిణీ

*శాలిగౌరారం 27 ప్రభాతవార్త*



వేసవికాలంలో హమాలీలకు చల్లటి మజ్జిగను పంపిణీ చేయడం అభినందనీయమని ఎస్ఐ సతీష్ అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న 200 మంది హమాలీలకు శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వర్గీయ బుడిగె యాదగిరి జ్ఞాపకార్థం వారి కుమారుడు బుడిగె శ్రీనివాస్-నాగమణి ఆర్థిక సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఎన్నో సామాజిక స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గుజలాల్ శేఖర్‌బాబు, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ చామల మహేందర్‌రెడ్డి, క్లబ్ జోనల్ చైర్మెన్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాసులు, దునక వెంకన్న, కోశాధికారి మారోజు వెంకటచారి, సభ్యులు మారం వేణుగోపాల్‌రెడ్డి, చిర్రబోయిన శ్రీనివాస్, వడ్లకొండ భిక్షంగౌడ్, దామెర్ల శ్రీనివాస్, రామడుగు వెంకటరామశర్మ, మద్ది వెంకటరెడ్డి, మార్కెట్ ధాన్యం కొనుగోలు ఇన్‌చార్జి కర్నాటి శంకర్, హమాలీల సంఘం అధ్యక్షులు బట్ట శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

*త్రిపురారం,27మే,ప్రభాతవార్త:*




క్రీడలు దేహదారుఢ్యంతోపాటు, స్నేహ సంబందాలను పెంపొందిస్తాయని సర్పంచ్ నామ రాజు అన్నారు.మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంలో సిపిఎల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిలో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంటులు దోహదపడతాయని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకుని క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ మైలారుశెట్టి సైదయ్య,మాజి ఎంపిటిసి నూనె చిన్నాలు, విశ్రాంత ఉపాద్యాయులు బొలిశెట్టి వెంకటనరసయ్య, వెంకటేశ్వర్లు వీరయ్య,వార్డు సభ్యులతో పాటు యూత్ ఆర్గనైజర్లు వెంకట్, అఖిల్, అన్వేష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

**ఫౌండేషన్ సేవలు అభినందనీయం:**

క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు శారీరక బలం కల్పించడం,దాహార్తిని తీర్చేందుకు పండ్లు ,మజ్జిగ ప్యాకెట్లు,మంచినీళ్లు అందించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి,ఆర్గనైజర్లు అశోక్, అజయ్,చిరంజీవి, సతీష్‌లను నిర్వాహకులు అభినందించారు.

# పేదలకు రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలి

*నాగారం 27 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇండ్ల స్థలాలు కలిగిన వారికి ఇంటి నిర్మాణం కోసం 3 లక్షల రూపాయలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు దళిత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మాన ుకోవాలని అన్నారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడ ̆పూరి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, త ంగెళ్ల వెంకన్న, మారయ్య, రా ములు తదితర్లులు పాల్గొన్నారు.



# అబ్బాయిలు అమ్మాయిలు సమానమే

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



లింగ వివక్షత చూపకుండా అబ్బాయి అమ్మాయిలను సమానంగా పెంచాలని పల్లే దవాఖానా డాక్టర్ సమతరాణి అన్నారు. శనివారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో మార్పు సొసైటీ అధ్వర్యంలో కస్తూరి ఫౌండేష్, దళిత ఉమెన్స్ కలెక్టివ్ వారి సహకారంతో లింగ వివిక్షత బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల మీద అసమానత ఆత్యాచారాల వ్యవహారాలు రుద్ద రాదని సమాజంలో బాలికల పట్ల చిన్న చూపు తగదని బాలికల హక్కుల కోసం చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చిన్న వయసులో బాలికలకు పెండ్లీళ్లు చేయవద్దని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బాలికల కమిటీని ఏకగ్రీవంగా వేశారు. ఈ కార్యక్రమంలో మార్పు సొసైటీ బాధ్యులు విప్లవ్‌కుమార్, ఏఎన్ఎం లలిత, మాధవి, పంచాయతీ కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, అంగనివాడి కార్యకర్తలు అశ్విని, మంజుల, హేమలత, ఆశా కార్యకర్తలు భద్ర, కలమ్మ, మంజుల, ఉమ, కిశోర బాలికలు మనీష, దివ్య, నవ్య, కళ్యాణి, కావ్య, సోని, ప్రవళిక, సంధ్య, బిందు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజరవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బిజెపి మున్సిపాలిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వల్ల కలిగే లాభాలను ఇంటింటికి తెలియజేయాలని పథకాల ద్వారా లబ్దిదారులను కలిసి మాట్లాడాలని మహాజన్ సంపర్క్ అభినయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు చిర్రబోయిన హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ జడ్పిటిసి పేరాల పూలమ్మ, జిల్లా కార్యదర్శి మేడబోయిన యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల వెంకట్‌రెడ్డి, గిరిజన మోర్చ నాయకులు సంతోష్‌నాయక్, మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు మూల వెంకన్న, వంగరి సోయమ్మ, శ్రీకాంత్, అనంతారం బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు చిలకు అశోక్, సుజాత, కొండ సోమయ్య, నిర్మాల మల్లయ్య, వీరన్న, మధు, విష్ణు, సోమిరెడ్డి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాల్టీ పరిధిలోని 14,15వ వార్డులలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కౌన్సిలర్లు పొన్న రాజ్యలక్ష్మి, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులలోని మురికి కాలువలు శుభ్రం చేయించి కంపచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సైదులు, సానిటరీ ఇన్స్‌ఫెక్టర్ లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసిల ఓట్ల కోసమే కుల వృత్తులకు ఆర్థిక సహాయం

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో బిసిల ఓట్లు దండుకోవడం కోసమే కుల వృత్తులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేస్తామని చెప్పడం బిసిలను మోసం చేయడమేనని బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాలైన రాజకీయ అధికారం కోసం, బిసిల ఓట్ల కోసం కుల వృత్తులకు చేయూతనిస్తున్నామని చెప్పడం మోసం చేయడమేనని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బిసిలలోని కొన్ని కులాలకు బర్లు, చేపలు, గొర్రెలు కుల వృత్తులకు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని చెప్పారు. కుల వృత్తులు చేసుకునే వారికి యంత్రాలు కొనాలంటే యంత్రాలకు ఐదు లక్షల నుండి పది లక్షల వరకు ఖర్చవుతుందని కాని ప్రభుత్వం ముష్టి వేసినట్లు లక్ష రూపాయలు ఇస్తానని చెప్పడం మంచిది కాదన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బిసిలను అడుగడుగునా అవమానపరుస్తూ బిసిలోని విద్యార్థులు, యువకులు చదువులు అయిపోయి ఏదైన పరిశ్రమలు స్థాపించాలనుకుంటే వారికి ఆర్థికంగా బలోపేతం చేయాల్సింది పోయి గొర్లు, బర్లు, చేపలు అని చెప్పి వారిని అవమానపరచడమేనని అన్నారు. బిసిలకు తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఇవ్వని రుణాలు ఇప్పుడు ఇస్తామని ప్రకటించడమంటే బిసిలను మరోసారి మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం పది లక్షల రూపాయలు రైతు బంధు మాదిరిగా ఒకేసారి 70 లక్షల కుటుంబాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2023 జరిగే ఎన్నికల్లో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు బిసిలకు అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు కాసాని శ్యామ్ యాదవ్, అంబటి మహేష్‌గౌడ్, శీల ఉపేందర్‌గౌడ్, వంగరి బ్రహ్మం, తాళ్లపల్లి లింగయ్యగౌడ్, గాదరబోయిన తరుణ్, ప్రశాంత్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బంద్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**తిరుమలగిరి 27 ప్రభాతవార్త**

తిరుమలగిరి పట్టణ బంద్‌ను స్వచ్ఛందంగా పాటించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అఖిలపక్షం తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి కందుకూరి సోమన్న అన్నారు. శనివారం తిరుమలగిరిలో అఖిలపక్ష నాయకులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దళిత బంధు లబ్దిదారులకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించినందుకు కాంగ్రెస్, బిజెపి, అఖిలపక్ష, ఎమ్మార్పీఎస్ నా కొడుకులకు కూడా దళిత బంధు వచ్చిందని అహంకారపూరితమైన మాటలు మాట్లాడి దళితు, కాంగ్రెస్, బిజెపి నాయకుల ఆత్మగౌరవాన్ని కించపరిచారని చెప్పారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తూ వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ తిరుమలగిరి మండకేంద్రంలో ఈ నెల 24న నిర్వహించిన అఖిలపక్ష ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి, కాంగ్రెస్, వైఎస్సార్ తెలంగాణ పార్టీ, ఎమ్మార్పీఎస్, సిపిఎం, ఎంసిపిఐ, బిఎస్‌పి, సిపిఐఎంఎల్, డిఎస్‌పి వివిధ సామాజిక ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడానికి తిరుమలగిరిలో వందలాది పోలీసులను దించి కొనసాగిన అక్రమ అరెస్టులను నిరసిస్తూ శుక్రవారం పట్టణ బంద్ నిర్వహించామని చెప్పారు. ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సంపూర్ణ బంద్ జరిగిందని బంద్‌ను విఫలం చేయడానికి నిన్న ఉదయం నుండి తిరుమలగిరిలో ఎక్కువ మంది పోలీసులను దించి అన్నిరకాల ప్రయత్నాలు చేసిన బంద్‌ను సంపూర్ణం చేసిన పట్టణ పరిధిలోని వివిధ వ్యాపార వాణిజ్య దారులకు, అన్ని రకాల దుకాణదారులకు బంద్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అఖిలపక్ష భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకై సమావేశమై త్వరలోనే ఉద్యమ కార్యక్రమాన్ని రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, సిపిఎం నాయకులు కడెం లింగయ్య, బిజెపి గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి సంతోష్‌నాయక్, వైఎస్సార్ తెలంగాణ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు పరమేష్, ఎంఎస్‌పి జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, కందుకూరి శ్రీనివాస్, మందుల రాము, సతీష్, నరేష్, మహేష్, రమేష్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ వ్యవహారంతోనే సంతోష్ హత్య

**దేవరకొండ,27మే,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలో సంతోష్ అనే యువకుడిని హత్యచేసిన కేసులో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్టు దేవరకొండ డిఎస్పీ మేకా నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం దేవరకొండ పట్టణంలో డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన ఆవుల గాయత్రి (16) నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం దుగ్గినెల్లి గ్రామానికి చెందిన సంతోష్ (18) కు నల్లగొండలో చదువుతున్న క్రమంలో ఇద్దరిమధ్య పరిచయం ఏర్పడి ,పరిచయం కాస్తా ప్రేమకు దారితీసింది. ఈ విషయం అమ్మాయి గాయత్రి తల్లిదండ్రులకు తెలియడంతో గత 3 నెలల క్రితం వేధిస్తున్నాడని షీటీంలో కేసు పెట్టి అబ్బాయి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి మరోసారి ఇలా చేయవద్దని హెచ్చరించారు. ఐనప్పటికీ సంతోష్, గాయత్రి వినిపించుకోకుండా ఎప్పటిలాగే ఫోన్‌లో మాట్లాడుకుంటున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ నెల 25వ తేది గురువారం సంతోష్ గుర్రంపోడు మండలం కొప్పోల గ్రామంలో అమ్మాయి గాయత్రి ఇంటికి రావడం జరిగిందని, గాయత్రి తండ్రి ఆవుల మల్లయ్య పనికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇద్దరు ఇంట్లో ఉండటం చూసి తండ్రి మల్లయ్య కోపోద్రిక్తుడై తన తల్లి ఆవుల మల్లమ్మ , దగ్గరి బంధువు ఆవుల నగేష్‌ను పిలిపించుకుని క్షణికావేశంలో సంతోష్‌పై రోకలిబండతో దాడి చేయడంతో తీవ్రంగా గాయ పడిన సంతోష్ స్పృహతప్పి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ హత్యకేసును పోలీసులు ఛేదించి నిందుతులు ఆవుల మల్లయ్య, ఆవుల నగేష్, ఆవుల రాములమ్మ ముగ్గురిని శుక్ర వారం సాయంత్రం అరెస్టువేసి శనివారం నల్లగొండ కోర్టుకు రిమాండ్ చేస్తున్నట్లు డిఎస్పీ నాగేశ్వర్‌రావు వెల్లడించారు. ఈ విలేకరులు సమావేశంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ శివప్రసాద్ ఉన్నారు.



# బిజెపి మండల సమావేశాన్ని విజయవంతం చేయండి

**చింతపల్లి,27మే,ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ చింతపల్లి మండల సమావేశం ఆదివారం నసర్లపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి కార్యవర్గ సభ్యులు, ప్రముఖ అడ్వకేట్ కర్నాటి సురేష్ వచ్చేయనున్నారని తెలిపారు. మండలంలోని బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జ్ బూత్ అధ్యక్షులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటా

**త్రిపురారం,27మే,ప్రభాతవార్త:**

నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు , నాయకులకు అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కంపసాగర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సంద్రాల లింగయ్య, భవానిల కుమారుడైన మహేష్, మల్లేశ్వరి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, వేణుగౌడ్, కొండ బాస్కర్, శీను, సైదులు ,తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామానికి చెందిన అవిరెండ్ల శీను ఇటీవల కిడ్నీ సమస్యతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి , ఆర్థిక సహాయం అందజేశారు.

## 108 పైలట్‌కు ఆర్థిక సహాయం అందజేత

**నకిరేకల్, మే27, ప్రభాతవార్త:**



108 అంబులెన్స్‌లో 16 సంవత్సరాలుగా సేవలు అందించి అకస్మాత్తుగా గుండె నొప్పితో గత నెలలో మరణించిన నకిరేకల్ 108 పైలట్ అబ్దుల్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల తరపున రూ. 1,08,101లు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు శనివారం రోజున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా 108 సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ట్రెజరీ గౌడ్, మరియు ఉద్యోగులు కిరణ్, యాదగిరి , సునీల్, శేఖర్‌రెడ్డి, నాగాచారి, చంద్రశేఖర్, రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 108 అధికారులు మరియు తెలంగాణ రాష్ట్ర 108 సంఘం రాష్ట్ర నాయకులు ఉద్యోగులను అభినందించడం జరిగింది.

## రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను ఘనంగా సన్మానించిన పల్స శ్రీనుగౌడ్

**నకిరేకల్, మే27, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ నకిరేకల్ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ శనివారం రోజున ఖమ్మం వెళ్లే దారిలో బండి సంజయ్‌కి నకిరేకల్ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్ పట్టణ కమిటీతో కలిసి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మైల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సింగిరెడ్డి శ్యామ్‌రెడ్డి, గుర్రం నాగచంద్రు, జల వెంకన్న, పబ్బు వెంకన్న, బ్రహ్మయ్య, ప్రకాశ్, గోపాల్, రమేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ఇంటింటికి తెలియజేయాలి



*నాగారం 27 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాలలో ఇంటింటికి తెలియజేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. శనివారం నాగారం మండల కేంద్రంలో జరిగిన బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయి నుండి మండల పార్టీ అధ్యక్షుల వరకు అందరూ తమ శక్తి మేరకు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వలన కలిగే లాభాల గురించి ఇంటింటికి తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిదారులను ప్రజలను కలిసి మాట్లాడాలని మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, నాగారం మండల అధ్యక్షుడు మొల్కపురి చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు నాగు వెంకన్న, బిజెపి మండల నాయకులు గిరిప్రసాద్, సురేష్, సోమేష్‌గౌడ్, సైదులు, రమేష్, వెంకన్న, అర్జున్, శిరస్సు వెంకన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



*నకిరేకల్, మే27, ప్రభాతవార్త:*

నకిరేకల్ మండలంలోని వల్లభవాపురం గ్రామంలో మార్నింగ్ వాక్‌లో భాగంగా శనివారం నాడు ఉదయం ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని పలు వీధుల్లో పర్యటించి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పెండింగ్‌లో ఉన్న పనులను పరిశీలించారు. ప్రతి వీధిలో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మించేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నీటికి ఇబ్బందులు అవుతున్నామన గ్రామస్తులు తెలపడంతో తక్షణమే బోరు వేపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో 17 మంది దళిత బంధు లబ్దిదారులతో మాట్లాడి వారి ఆర్థిక సంపాదన గురించి తెలుసుకున్నారు. దళిత బంధు మంజూరు చేసిన సిఎం కెసిఆర్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# సిపిఐ ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి



*చండూరు,27మే,ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో సిపిఐ ఆధ్వర్యంలో లక్షమందితో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులకు సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శనివారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గం సమావేశానికి వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ,పెట్టుబడిదారులకు కొమ్ముకాసూనత దేశ సంబదను కొల్లగొడుతుందని అన్నారు. బిజెపి ప్రజల మద్య మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామి అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి,డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం,నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, ధళితబంధు ఒకే దఫాలో లక్షరుణమాఫి వాగ్దానాలను అముల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. జూన్ 4న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లక్షమందితో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ,అజీజ్ పాషా, తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు.సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న, సిహెచ్ ఉషయ్య, గంటా రమేష్, పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకును తగులబెట్టాలనే ఉద్దేశంతో బంకు వెనకాల జమ్మికి నిప్పు పెట్టటం పిరికిపంద చర్య



*నకిరేకల్, మే27, ప్రభాతవార్త:*

నకిరేకల్ తాటికల్ రోడ్డులోని దైద రవీందర్ పెట్రోల్ బంకును తగులబెట్టాలనే ఉద్దేశంతో నిన్న సాయంత్రం 6 నుండి 7 గంటల మధ్య గుర్తు తెలియని వ్యక్తులు బంకు వెనకాల వున్న జమ్మికి నిప్పు పెట్టటం జరిగింది. గాలికి మండలు చెలరేగటంతో అర్ధరాత్రి వరకు మంటలు అదుపులోకి తీసుకురావటానికి తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడటం పిరికిపంద చర్య అని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని రాజకీయంగా ఎదుర్కొవాలి కానీ ఇలా ఆస్తులని ధ్వంసం చేయాలని చుట్టుపక్కల జనాలను ఇబ్బంది పెట్టి ఆత్మస్థైర్యం దెబ్బ తీయాలని చూస్తే అది మీ ఆవివేకం అని ఇలాంటి తాటాకుచప్పుళ్ళు భయపడనని ప్రశ్నించే గొంతుకగా ప్రజల కోసం ప్రశ్నిస్తానని తెలిపారు. ఈ చర్యకు పాల్పడ్డ గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను కోరారు. ఈకార్యక్రమంలో యండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, వెంటెపాక సతీష్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, దైద సురేష్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, గాదెరామ్‌చంద్రయ్య, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రత్నం మృతి కుటుంబానికి తీరనిలోటు

*పెన్‌పహాడ్, మే 27, ప్రభాతవార్త:*



టైల్స్ మేస్త్రీ గండమళ్ల రత్నం మృతి కుటుంబానికి తీరనిలోటని టీఆర్ఎస్ మండల నాయకులు మండాది రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామ చెందిన గండమల్ల రత్నం వయసు 40 అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు మండాది రమేష్‌గౌడ్ పార్థీవదేహానికి పూలవ గాల వేసి కుటుంబానికి పూలమాల కుటుంబానికి సంతాపం తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నం లేని లోటు కుటుంబానికి తీరనిలోటు అని అన్నారు. మృతునికి ఒక కుమార్తె, ఉన్నారు. సంతాపం తెలిపిన వారిలో బొల్లెద్దు అశోక్, కలం చెర్వు నవీన్, లింగమల్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలమల్లు రవియాదవ్, సోమయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కనకమ్మ మృతి పట్ల నాయకులు సంతాపం

*పెన్‌పహాడ్, మే 27, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రణపంగ చంద్రయ్య సతీమణి రణపంగ కనకమ్మ అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆమె మృతదేహానికి బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నల్లపు శ్రీనివాస్ పూలమాల వేసి నివాలులర్పించి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేసి మాట్లాడారు. కనకమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. సంతాపం తెలిపిన వారిలో దేవాలయ కమిటీ చైర్మన్ దాచేపల్లి సుధాకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఒగ్గు గోపి, రణపంగ సైదులు, నాయకులు రణపంగ దుర్గయ్య, ఒగ్గు రాములు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేద్దాం

*తిప్పర్తి, మే27, ప్రభాతవార్త:*



నల్లగొండ నియోజకవర్గం తిప్పర్తి మండలం గంగన్న పాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణకు విచ్చేసిన బిజెపి నాయకులు డా నాగం వర్షిత్‌రెడ్డి అంగరంగ వైభవంగా గ్రామస్తులు డప్పులతో కోలాటాలతో స్వాగతం పలికారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎలక్షన్‌లో గెలుపే లక్ష్యంగా మనందరం కలిసికట్టుగా పనిచేసి డబల్ ఇంజన్ సర్కార్ లాగా త్రిపుల్ ఇంజన్ సర్కార్ కేంద్రంలో రాష్ట్రంలో మన నియోజకవర్గంలో మన బిజెపి పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. మేరా బూత్ మజ్బూత్ అనే నినాదంతో బూతులలో ఉన్నటువంటి ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలన్ని ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పల్లె ప్రకాష్ 234 బూతు అధ్యక్షులు గంటెకంపు మధు, మర్రి చందు, మర్రి కరుణాకర్, కాటపల్లి రామకృష్ణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సారధ్యంలో నిరుపేదలకు బరోసా : జైపాల్‌రెడ్డి

బీబీనగర్, మే 27 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికై పారదర్శకంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మండల రైతు బంధు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నంపట్ల గ్రామానికి చెందిన మట్ట అమరమ్మకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు అయిన రూ.28 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అద్యక్షులు పర్వతం శ్రీశైలం యాదవ్, బిసి మండల అధ్యక్షులు కసగోని



ఆంజనేయులుగౌడ్, కందాడి బాల్‌రెడ్డి, కందాడి ధర్మారెడ్డి, మెరుగు రమేష్‌గౌడ్, కసగోని చిరంజీవి తదితరులున్నారు.

## యోగా మహోత్సవ్-2023కు తరలి వెళ్లిన వెంకిర్యాల విద్యార్థులు

బీబీనగర్, మే 27 ప్రభాతవార్త

ఆయుష్ మరియు జాతీయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పేరెడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మమోత్సవ్-2023 కార్యక్రమానికి యోగా మిత్ర ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ తరపున వెంకిర్యాల గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు 60 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, యోగా మాస్టర్ జిట్ట సుధాకర్ మాట్లాడుతూ యోగా ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చదువుపై అవగాహన కల్పిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడడమే తమ సంస్థ ప్రధాన ల్యోమన్నారు. విద్యాశాఖ సహకారంతో మరిన్ని ప్రభుత్వ పాఠశాలకు తమ సేవలను విస్తరింపజేస్తామన్నారు. కాగా యోగామిత్ర మహోత్సవ్-2023తో తమ పిల్లలను భాగస్వాములను చేసినందుకు గాను వెంకిర్యాల గ్రామస్తులు



ఫౌండేషన్ ప్రతినిధులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యోగా మిత్ర ఫౌండేషన్ సభ్యులు నాగులవంచ కవిత, జిలకపల్లి లక్ష్మీనారాయణ, వల్లపు రమేష్ తదితరులున్నారు.

## ఘనంగా నందమూరి శత జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను శనివారం చౌటుప్లప్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో రాష్ట్ర కల్లుగీత కార్మిక, సహకార సంఘం చైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దాతల సహకారాన్ని తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. అనతంరం ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా ప్రజ్ఞాపాటవ పోటీలు విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్‌వి ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గురుకుల పాఠశాలల విశ్రాంత అధికారి కె.వెంకటనర్సయ్య, బడుగు శ్రీరాములు, కొంతం భాస్కర్‌రెడ్డి, డా॥శ్వేతా ప్రియాంక, సామిడి రాఘవరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి



బొంగు జంగయ్యగౌడ్, బొబ్బిళ్ల మురళి, ఎండి.హన్నుబాయి, గంగాపురం గంగాధర్, నల్ల పర్వతాలు, ఎరుకల బీమయ్య, రామాచారి, ఎన్టీఆర్ అభిమానులు తదితరులున్నారు.

## ఉరేసుకుని వలస కార్మికుడి మృతి

చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం చింతల గూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి వలస కార్మికుడు ప్రేమ విషయంలో తీవ్ర మనస్థాపానికి గురై చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. మృతుని బావ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెంగాల్ రాష్ట్రంకు చెందిన బురాదేవ్ రే, సందీప్ మైతిలు 132 కెవి వద్ద ఎలక్ట్రికల్ లైన్ వర్క్ చేసుకునేందుకు నెల రోజుల క్రితం చౌటుప్పల్‌కు వచ్చారు. బుదాదేబ్ రే (21) పనులు ముగించుకుని అద్దె ఇంటికి వచ్చిన వెంటనే ఫోన్ మాట్లాడుకుంటూ వెళ్లి సమీపంలో ఉన్న చెట్టుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు



## ప్రత్యేక పారిశుద్య వేడుకలు

చౌటుప్పల్, మే 27 ప్రభాతవార్త



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్‌గూప్త అన్నారు. స్థానిక 18వ వార్డులో శనివారం ప్రత్యేక పారిశుద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైనేజి కాలువలను శుభ్రం చేయించారు.బ్లాచింగ్ ఫౌండర్ చల్లించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగామన కల్పించారు. కార్యక్రమంలో కాసోజు మధు, వంకర్, వార్డు అధికారులు సర్వెల్లి బుచ్చిరాములు, హమీద్ పాషా, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణం కోసం రాజగోపాల్‌రెడ్డి రూ.25 వేల విరాళం

సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టా మహోత్సవవానికి మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రూ.25 వేలను బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు ఉప్పరగోని సంజీవ, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, మాజీ సర్పంచు ఏర్పుల అంజమ్మ, వంగరి రఘు, బద్దం యాదయ్య, మొగుదాల వెంకటేశం, భూపతి బలరాం, ఉప్పల వెంకటేష్, చిలువేరు జంగయ్య, ఉప్పల నాగరాజు తదితరులున్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ నల్లవుల బాలకృష్ణ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నల్లవుల బాలకృష్ణ మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన బాలకృష్ణ యాదగిరిగుట్టకు బదిలీపై వచ్చారు. శనివారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంపు

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ దరఖాస్తుల గడువు ఈనెల 30వరకు పొడించడం జరిగిందని ప్రిన్సిపాల్ జీ.రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రాణం ఉన్నంతవరకు ఐలన్న నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే కొనసాగుతా

రాజాపేట ప్రభాతవార్త:



తాను బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు బలవంతపు ప్రకటన చేయించాలని కండువా కప్పేరని, ప్రాణం ఉన్నంతవరకు ఆలేరు ఇన్చార్జి బీర్లే ఐలయ్య నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని రాజాపేట మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు నర్సాపురం గ్రామానికి చెందిన రాంగళ్ళ అమరేందర్ తెలిపారు. శనివారం ఆయన యాగిరిగుట్టలో బీర్ల ఐలయ్యను కలిసి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాంజి నాయక్, విటల్ నాయక్, చందు నాయక్, రాజు సీతారాం, నర్సాపురం గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఐరేని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద రఘునాథపురం కోసం సాగుతున్న దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 291వ రోజు చుట్టు ఉన్న గ్రామాప్రజల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లురిచిన్న పోచయ్య, కలకుట్ల కొమరేయ్య, కొమ్మగాని శాంతయ్య, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, కటకం గణేష్, ఎలిగేటి మధు, బల్ల బలరాజు, మీసగోపాల్, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎలిగేటి మహేష్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారాదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ప్రచార పత్రికలు ఆవిష్కరణ

**మోత్కూరు, ప్రభాతవార్త :**

మోత్కూరులోని శ్రీవెంకటేశ్వర కాలనీలో గల శ్రీవెంకటేశ్వర స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ నెల 4 నుండి 7 వరకు ఘనంగా నిర్వహించాలని ఆలయ ట్రస్ట్ కమిటీ వెల్లడించింది. శనివారం ఆలయ ఆవరణలో పుర అధ్యక్షురాలు తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జే.లక్ష్మీనరసింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ఎన్.చంద్రారెడ్డి, వెంకటేశ్వర కాలనీ చైర్మన్ గనగాని నరసింహా తదితరులు బ్రహ్మోత్సవాల ప్రచార పత్రికలను విడుదల చేశారు. 6వ తేదీన కళ్యాణోత్సవం, ఊరేగింపు మహాన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కమిటీ ప్రతినిధులు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో విజయవంతం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ మెంబర్లు, స్థానికులు పైళ్ల సోమిరెడ్డి, గుండ మల్లేష్, మెట్టు మంగేష్, ముప్ప వెంకటరెడ్డి, జే.రామచంద్రగౌడ్, గట్టు వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, తిరుమలరెడ్డి, పోల్చాని వెంకటరెడ్డి, పురోహితులు విష్ణు స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## కంఠమహేశ్వర స్వామి, దుర్గమ్మ దేవాలయాలను దర్శించుకున్న బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

ఆత్మకూరు(ఎం) మోదుబావిగూడెంలో జరుగుతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి, శ్రీ దుర్గమ్మ తల్లి దేవాలయ ఉత్సవాలలో పాల్గొని శ్రీ కంఠమహేశ్వర స్వామి, దుర్గమ్మ దేవతా విగ్రహాలను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య దర్శించుకున్నారు. కంఠ మహేశ్వర స్వామి మాలధారణ భక్తులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామస్తులకు మంచి నీళ్ళ క్యాన్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, స్థానిక సర్పంచ్ బబ్బూరి మాధవి రమేష్, స్థానిక ఎంపీటీసీ మర్యాల వెంకన్న, నాయకులు బత్తిని ఉప్పలయ్య, బుషిపాక ఉప్పలయ్య, పోతగాని మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, పంజాల నర్సయ్య, లోడి యాదగిరి, ఒగ్గేపు శ్రీహరి, బందయ్య, కోల రాములు, బబ్బూరి రాములు, యెలగందుల శ్రీను, గుండెగాని కిరణ్, గడ్డం హరీష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన డాక్టర్ విజయ్‌భార్గవ్

**భువనగిరి ప్రభాతవార్త:**

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయాన్ని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ్‌భార్గవ్ శనివారం భువనగిరి కేంద్రంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవంతో భాగంగా పట్టణానికి చెందిన పర్వతారోహ కురాలు కుమారి అన్వితరెడ్డి తన తదుపరి పర్వతమును అధిరోహించుటకు గాను జూన్ నెలలో అమెరికాకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో భువనగిరి ఐఎంఏ డాక్టర్స్ బృందము అన్వితరెడ్డికి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డాక్టర్ విజయ్‌భార్గవ్ మాట్లాడుతూ.. మన దేశ త్రివర్ణ పతాకాన్ని అమెరికాలోని ఎత్తైన శిఖరాలలో ఒకటైన మౌంట్ అకాంకొగువాపై ఎగురవేసి మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేశాయాలని ఐఎంఏ తరపున మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాధాకృష్ణమూర్తి, డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ ఎర్ల అనిల్‌రెడ్డి, డాక్టర్ రచ్చ సత్యనారాయణ, వివిధ క్లినిక్ డాక్టర్లు పాల్గొన్నారు.



## అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు కనబడితే వెంటనే 100కు డయల్ చేయాలని భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పెట్రోలింగ్ మొబైల్ పోలీస్ టీములు పర్యవేక్షించాలని తెలిపారు. వేసవి కాలంలో రాత్రి వేళల్లో ఆరుబయట, మేడల మీద పడుకునే వారు తలుపులకు తాళాలు వేసి తమ దగ్గరలో పెట్టుకొని పడుకోవాలని తెలిపారు. అవసరానికి మించిన డబ్బులు గానీ విలువైన వస్తువులు కాని ఇంట్లో పెట్టుకోవరాదని అడ్డగూడూరు ఎస్ఐ జి.ఉదయ్‌కుమార్ తెలిపారు. మీరు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చిన, వివాహాది శుభకార్యాలకు వెళ్ళాల్సి వచ్చిన మీ ఇంటి పక్కనే వారికి తప్పకుండా చెప్పడం మర్చిపోవద్దని అన్నారు. గ్రామాలలో బోడ్రాయి పండుగలు, దుర్గమ్మ పండుగలు వంటివి జరిగేటప్పుడు జనాలు జాగ్రత్తగా ఉండాలని గుర్తు తెలియకుండా దొంగతనాలకు పాల్పడే దుండగులు మన మధ్య ఉండి గమనిస్తుంటారని, అప్రమత్తంగా ఉండకపోతే నష్టపోతామని తెలియజేశారు. రోజు వారీగా గ్రామాలలో గల్లీ గల్లీ తిరిగే రకరకాల వస్తువులు అమ్మేవాళ్ళను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వారి వివరాలు నమోదు ఉన్నవో స్థానికులకు దొంగల నుండి మోసపోకుండా ఉండడానికి కొంత మెరుగు ఉండవచ్చని కొందరు అధికారులు, నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ధాన్యం సమస్య పరిష్కరించిన గొంగిడి మహేందర్‌రెడ్డి

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని చల్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద పేరుకున్న ధాన్యమును డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పరిష్కారం చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులో గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిసి ధాన్యం కొనుగోలు ఎగుమతి విషయంపై జాప్యం జరుగుతున్న విషయాన్ని తెలుపగా వెంటనే స్పందించినట్లు చెప్పారు. మహేందర్‌రెడ్డిని కలిసిన వారిలో పీఏసీఎస్ డైరెక్టర్ గుంటి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, మహేందర్‌రెడ్డికు ధన్యవాదము తెలిపారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన రఘునాథపురం పద్మశాలీ కులస్తులు

**రాజాపేట ప్రభాతవార్త:**



హైదరాబాద్‌లో పద్మశాలి ఆత్మగౌరవ భవన శంకుస్థాపన కార్యక్రమంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి.హరీష్‌రావును కలిసి చేనేత, పవర్ లూమ్స్ కార్మికులకు, బీసీలకు ఇచ్చే లక్ష లోన్ పథకంలో చేనేత, కుటీర పరిశ్రమ కింద ఉన్న పవర్ లూమ్స్ వారికి రూ.లక్ష ఇవ్వాలని, చేనేత భీమ ఇన్సూరెన్సను 59 సంవత్సరాలు కాకుండా పనిచేసే ప్రతి ఒక్కరికి వయసుతో నిమిత్తం లేకుండా సవరణ చేయాలని, చేనేత, కుటీర పరిశ్రమలో ఉన్న పవర్ లూమ్స్ కార్మికులకు హైస్ కం వర్క్ షెడ్ కింద రూ.10 లక్షలు ఇవ్వాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

## విత్తనాల షాపుల తనిఖీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాలు దుకాణాలను యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె దుకాణాలను ఎరువులు, విత్తనాల నిల్వలను, స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారులు శిల్ప, లావణ్య, పావని, స్థానిక ఎస్సై డీ.నాగరాజు ఉన్నారు.

## ఎంపీటీసీ నిధి నుండి పైప్ లైన్ పనులు ప్రారంభం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



మండలంలోని మల్లాపురం గ్రామంలో ఎంపీటీసీ నిధి నుండి కర్రె విజయ వీరయ్య సుమారు మూడు లక్షల నిధులతో పైప్ లైన్ పనులు ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ శిలా శ్రీశైలం, జడ్పీటీసీ తోటకూరి అనురాధ, గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి ఉపాధి హామీ పనికి డబ్బులు తమ ఖాతాలో జమ అవుతుందా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ఉమేష్, వార్డు సభ్యులు గల్లేని భాస్కర్, జిన్న బాలరాజు, పాల సంఘం చైర్మన్ ఒగ్గు బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు దుద్దుల రాజు, కర్రె చంద్రశేఖర్, బరిగె మల్లేష్, భుశోల రాము, శిఖ శేఖర్, జహంగీర్, కర్రే లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం డిఐజి రవిశంకర్, డిఐజి జార్ఖండ్ విజయలక్ష్మి, డీఐజి ఏసీబి బీహార్ ప్రేమలత, ఐజి నాగాలాండ్ రూప, డిఐజి ఎస్ఐబి సిమ్లా అమొంగ్ర దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు ఉదేవు రాజు తదితరులు పాల్గొని స్వామివారి ప్రసాదం వారికి అందజేశారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూనే ఐస్‌క్రీమ్ తయారీ నిర్వహిస్తున్నాము

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్టలో మహీంద్ర ఐస్‌క్రీమ్ తయారీలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం ఐస్‌క్రీమ్ తయారీలో నాణ్యత పాటి స్తున్నామని, గత 10 సంవత్సరాలుగా ఫుడ్ గ్రేడ్‌కు సంబంధించిన అన్నీ లైసెన్స్‌లను కలిగి ఉండి, యాదగిరిగుట్ట, పరిసర ప్రాంత ప్రజలకు కూడిన స్వచ్ఛమైన ఐస్‌క్రీమ్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని, కావాల్సి కొని తమ పై తప్పుడు సమాచారం ఇచ్చి వ్యాపారం దెబ్బ తీసేందుకు కొందరు వ్యక్తులు చేసిన కుట్రగా భావించారు. లైసెన్స్‌లకు సంబంధించిన ఎటువంటి లైసెన్స్‌లు డేట్ అయిపోలేదని తెలుసుకోకుండా అధికారులకు తప్పుడు ప్రచారం ఇచ్చారని అన్నారు. మహీంద్ర ఐస్‌క్రీమ్ తయారీలో నాణ్యత క్రమం తప్పకుండా పాటిస్తున్నామని పాపట్ల కృష్ణ మహీంద్ర ఐస్ క్రీమ్ ప్రొప్రైటర్ అన్నారు.

# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

తుంగతుర్తి 27 ప్రభాతవార్త

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలోని అవుసలోని కుంటలో ఉపాధి పనులు నిర్వహిస్తుండగా కొండ వీరస్వామి(75) వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో తోటి కూలీలు ప్రథమ చికిత్సలో భాగంగా సపర్యలు చేస్తుండగానే మృతి చెందారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఉపాధిహామీ నిబంధనల ప్రకారం వేసవిలో సరైన ఏర్పాట్లు చేయడం లేదని ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యం వల్లే వీరస్వామి మృతి చెందాడని ఆరోపించారు.



మృతురాలి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# టెండర్ కమ్ బహిరంగ వేలం

నార్కట్‌పల్లి, మే 27 ప్రభాతవార్త

చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వివిధ హక్కుల కొరకు నిర్వహిస్తున్న బహిరంగ వేలం కమ్ టెండర్ ప్రక్రియ సరైన పాటదారులు రాక వాయిదా పడుతూ జూన్ 3న మళ్ళీ నిర్వహించనునట్లు దేవాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు విడతలలో నిర్వహించిన వేలంపాటలో కొన్ని హక్కులను పాటదారులు సొంతం చేసుకున్నా మిగిలిన వాటికి జూన్3న తిరిగి వేలం పాట నిర్వహిస్తామని మిగిలిన వివరాలకు దేవాలయ కార్యాలయంలో సంప్రదించాలని దేవాలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ కుమార తెలిపారు. హుండీ లెక్కింపు- ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 31న స్వామి వారి మహామండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఔదార్యం

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన తోంట నాగమణి గత ఆరు నెలలుగా రక్తహీనతతో బాధపడుతుంది. 15 రోజుల క్రితం కామినేని ఆసుపత్రికి వెళ్ళి రక్త పరీక్ష చేయగా రక్తం చాలా తక్కువగా ఉందని, ప్రైవేటు ఆసుపత్రి వెళ్లమని సూచించగా ఆసుపత్రిలో ఫీజు ఎక్కువ కావడంతో మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థను ఆశ్రయించారు. ఈ విషయమై స్పందించిన సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కురిమేటి నవీన్ సంస్థలోని సభ్యుల ద్వారా ఏబీ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. అదేవిధంగా హస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి దాదాపు రూ.50వేలకు పైగా ఆసుపత్రి ఫీజు తగ్గించారు. అదేవిధంగా శనివారం వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు తోంట నరేందర్, గ్రామ పెద్దలు బర్రె కిష్టయ్య, జక్కుల ఎల్లయ్య, నల్ల పరుశురాములు, పంజాల అశోక్, ఉప్పాల సింహాద్రి, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# మోతె పిచ్చిరెడ్డికి సన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఉమ్మడి నల్లగొండ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డికి చైర్మన్ పదవిని రెండు సంవత్సరాలు పొడిగించిన సందర్భంగా శనివారం కూరెల్ల అక్షర భారతి గ్రంథాలయ కమిటీ సభ్యులు చైర్మన్ కూరెళ్ళ రమేష్ మర్యాదపూర్వక కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుధాని లక్ష్మయ్య, కార్యదర్శి బెజ్జగి బిక్షం, సహాయ కార్యదర్శి ఉప్పల నరసింహ సభ్యులు, కొమ్ము నరేష్, బండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# రూ.60 వేల పశుగ్రాసం దగ్ధం

తుంగతుర్తి 27 ప్రభాతవార్త



రూ.60 వేల విలువ గల పశుగ్రాసం ప్రమాదవశాత్తు దగ్ధమైన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎస్.కె.యాకుబ్‌కు చెందిన వ్యవసాయ పొలంలో ఉన్న నాలుగు గడ్డివాముల పశుగ్రాసం, బోరు పైపులు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైనట్లు తెలిపాడు. ఈ మేరకు తనకు రూ.60 వేల ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోని న్యాయం చేయాలని కోరారు.

# సాగర్ సిఐకి సన్మానం

నాగార్జునసాగర్, మే 27, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బీసన్నను నాగార్జునసాగర్‌కు చెందిన శ్రీ విఘ్నేశ్వర కళాపరిషత్ అధ్యక్షుడు దండు నాగేశ్వర్‌రావు బృందం శనివారం శాలువాలతో సన్మానించారు. ఈ బృందంలో బాలకృష్ణ, రాము, మోహన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పరులపై చర్యలు తీసుకోవాలి

నార్కట్‌పల్లి, మే 27 ప్రభాతవార్త

భక్తుల కొంగుబంగారంగా నిలుస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గత సంవత్సరకాలంగా జరుగుతున్న అవినీతిపి ఆధారాలతో సహా నిరూపించినప్పటికీ సదరు అవినీతిపరులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధింత రిపోర్టును ఇప్పటివరకు బయటపెట్టలేదని తెలంగాన బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ అన్నారు. శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్‌ను హైద్రాబాదులో కలిసి చెర్వుగట్టు ఆలయంలో జరుగుతున్న అవినీతిపై తాను ఇప్పటివరకు ఫిర్యాదు చేసినా వాటిపై ఎలువంటి రిపోర్టు బయట పెట్టలేదని వెంటనే రిపోర్టును మయట పెట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా గత ఎప్రిల్‌లో వేలాదిగా భక్తులు తరలివచ్చే అమావాస్య జాతర రోజు మూడు గుండ్లపై జరిగిన



రసీదుల అవినీతిని ఎలక్ట్రానిక్ మీడియా వారు కవర్ చేసి చూపించినా సదరు సిబ్బందికి స్థాన చలనం కల్పించారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై కూడా స్పందించాలని కోరారు. త్వరగా అవినీతి పరులపై చర్యలు తీసుకుని భక్తులను మోసం చేయకుండా చూడాలని ఆయన కోరారు.

# ప్రతి రోజు గంట సేపు విద్యుత్‌కు అంతరాయం

హాలియా, ప్రభాతవార్త.

మే 27: 33-11 కెవీ హాలియయా సబ్ స్టేషన్ పరిధిలోని హాలియా టౌన్-1,2 ఫీడర్‌లో ప్రతి రోజు సాయంత్ర 4.30 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని హాలియా ఏఈ బాలునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫేష్ అప్ కాల్ కొరకు విద్యుత్ సప్లై నిలిపి వేయబడుతుందని అట్టి సమయంలో హాలియా పట్టణంలోని ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహాకరించాలని కోరారు.

# ఎల్‌ఓసీ చెక్ అందించిన ఎమ్మెల్యే పైళ్ల

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని ఎదుల్లగూడెం గ్రామానికి చెందిన నోముల బుచ్చిరెడ్డి అనారోగ్యానికి గురియై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరి అయిన రూ.2,50,000 సీఓసీ చెక్‌ను భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మమండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు బోడపట్ల భారతమ్మ జాన్‌రెడ్డి, గూడూరు శిశశాంతిరెడ్డి, శంకర్ గౌడ్, నోముల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

బొమ్మలరామారం ప్రభాతవార్త:

పేరుకే ఎమ్మెల్యే క్యాంపస్ అని చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించుకోని ఎమ్మెల్యే అని నాగినేనిపల్లి ఎంపీటీసీ కిసాన్ మోర్చా రాష్ట్ర వర్గ సభ్యులు ఫకీర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. విలేకరులతో మా ట్లాడుతూ.. ప్రతి శనివారం ఎ మ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో అం దుబాటు లో ఉంటానని ప్రజలకు మా య మాటలు చెప్పి సమస్యలు



పట్టించుకోకుండా పరిపాలన సాగిస్తు న్న గొంగిడి సునీత మహేం దర్‌రెడ్డి మాజీపూర్ సమస్యలు గిట్టవా అని ప్రశ్నించారు. ప్రతి శనివారం మేము వచ్చి వినతిపత్రం ఇస్తున్న ఇక్కడ అందుబాటులో లేరని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామ సమస్యల కొరకై శనివారం క్యాంప్ ఆఫీస్‌కి వెళ్ళగా అక్కడ ఎవరు దర్శనం ఇవ్వకపోడంతో ఆమె ముఖద్వారానికి తమ సమస్యల చిట్టా అతికివేసామని ఆయన అన్నాదరు. గ్రామంలో జూన్ 1, 2 తేదీలలో గ్రామదేవతల పండుగ ఉందని, రోడ్డు సరిగ్గా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి ప్యాచ్ వర్క్ అన్న చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పరిద మహేష్, జితేందర్‌రెడ్డి, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 30న నాయుడుపాలెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

హాలియా, ప్రభాతవార్త. మే 27:

అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో పబ్బతి అంజనేయస్వామి 13వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 30వ తేదీన నల్లగొండలోని రివర్స్, మిర్యాలగూడలోని నిమ్ హాస్పటల్ డైరెక్టర్ నులక రవీందర్‌రెడ్డి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు కందుల నారాయణరెడ్డి, కందుల రాజేందర్‌రెడ్డి, సర్ధార్‌నాయక్‌లు శనివారం ఒక ప్రటకలనో తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ లావణ్యరెడ్డి, డాక్టర్ల బృందం నేతృత్వంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## స్టడీ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి జగదీష్‌రెడ్డి



నల్లగొండ టౌన్, మే 27 ప్రభాతవార్త : పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మహిళా ప్రాంగణం సముదాయంలో డిపిఆర్‌సి సెంటర్‌లో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు అవసరాని కనుగుణంగా పై చదువులకు ఉపయోగపడే విధంగా ఈ అధ్యయన కేంద్రం నిలవాలన్నారు. స్టడీ సెంటర్ వినియోగించుకోవడానికి వచ్చిన యువతీ యువకులు, చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచుతామని ఆయన తెలిపారు. ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడగానే కోచింగ్ సెంటర్‌లకు వెళ్తున్నారని, అది ఖర్చుతో కూడిన భారాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయిలో గ్రంథాలయాలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ల కోసం ఎదురు చూడకుండా పోటీ పరీక్షల కోసం ఈ స్టడీ సెంటర్‌ను కొనసాగిస్తామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా రీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండారు నరేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రనాయక్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినీనటి కరాటే కళ్యాణిపై సస్పెన్షన్ తగదు



నార్కట్‌పల్లి, మే 27 ప్రభాతవార్త : సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించినందుకు మా అసోసియేషన్ నుండి సస్పెన్షన్ కళారంగానికే సిగ్గుచేటని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని శ్రీకృష్ణుని రూపంలో పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సినీనటి కరాటే కళ్యాణి హైకోర్టును ఆశ్రయించి స్టే తెచ్చినందుకు గాను మా అసోసియేషన్ నుండి సస్పెండ్ చేయడాన్ని ఆయన ఖండించారు. వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కళా అగ్రనాయకుడు ఎన్టీఆర్‌ను భగవంతుని రూపంలో కాకుండా మనిషి రూపంలో పెట్టాలని పోరాటం చేసిన వారి మీద కక్ష సాధింపుగా సస్పెండ చేస్తారా అని, ఎన్టీఆర్ ఎన్నో పాత్రలు పోషించారని, వాటిని కాదని కేవలం కృష్ణుని పాత్రలో చూపడం సరికాదని, ఎన్టీఆర్ ను ఎన్టీఆర్‌గానే చూపాలని దానికి ఎవరూ అడ్డు చెప్పరని ఆయన అన్నారు. ఒక మనిషిని భగవంతుని రూపంలో చూపడం పట్లనే ఆక్షేపణ తెలిపామని ఆయన అన్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం భగవంతుని వర్ణంతులు ఉండవు, దేశ సంస్కృతికి వ్యతిరేకం కాబట్టే కరాటే కళ్యాణి చట్టాన్ని ఆశ్రయించావరని, దానిని కోర్టు కూడా సమర్థించినప్పుడు "మా అసోసియేషన్" ఎందుకు సమర్థించలేకపోతుందని ఆయన ప్రశ్నించారు. చిన్న చిన్న పాత్రలను వేసుకుంటూ జీవనం సాగిస్తున్న కరాటే ఎస్సీ, ఎసీటి బిసిలను చూసి జీర్ణించుకోలేకపోతున్నారా అని ఆయన అన్నారు. ఇప్పటికైనా వెంటనే సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని లేదంటే హిందూ సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, యాదవుల సంఘాలు అన్ని పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేసి "మా అసోసియేషన్" ను ముట్టడిస్తామని హిందూ సమాజం "మా అసోసియేషన్" ను సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి మే 27 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ పమేలా





భువనగిరి ప్రభాతవార్త : జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు జరగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల గురించి అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి శాఖ నిర్వహించే దశాబ్ది ఉత్సవాల లోగో, బ్యానర్లు విరివిగా పెట్టాలని, వెల్ఫేర్ స్కీమ్స్‌లో భాగంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతు బంధు, రైతు భీమ లాంటి అనేక సంక్షేమ పథకాలు ఏమైన పెండింగ్ ఉంటే లబ్ధిదారులకు ఈ దశాబ్ది ఉత్సవాలలో అందజేయాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల గురించి వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేయాల్సిన పనులను కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి భూపాల్‌రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెట్రో ధరలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి కోసం మంత్రి నిరంజన్‌రెడ్డికి వినతి



సంస్థాన్‌నారాయణపురం, మే 27 ప్రభాతవార్త

రిటైల్ పెట్రోల్ బంకులకు ఏ విధంగా పెట్రోల్, డిజిల్ అందిస్తున్నారో పిఏసిఎస్ సహకార సంఘాల ద్వారా నడుపుతున్న బంకులకు అదే ధరల్లో పెట్రో ఉత్పత్తులను అందించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి విన్నవించారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సహకారంతో రాష్ట్ర మంత్రి నిరంజన్‌రెడ్డిని జిల్లాకు చెందిన సహకార సంఘాల చైర్మన్లు కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు జక్కిడి జంగారెడ్డి, మోత్కురు చైర్మన్ అశోక్‌రెడ్డి, అడ్డగూడూరు చైర్మన్ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## అభివృద్ధి సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ: ఎమ్మెల్యే



ఆలేరు, మే 27, ప్రభాతవార్త: అభివృద్ధి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపల్ పరిధిలో 12వ వార్డులో దడిగే మల్లమ్మ ఇంటి నుండి కుమ్మరివాడ, ఈదమ్మగుడి, రైల్వే ట్రాక్ వరకు స్టాం వాటర్ డ్రైన్ నిర్మాణం నిధులు టీయుఎఫ్ఐడీసీ అంచనా విలువ 190 లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాదాని వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, జూకంటి శ్రీకాంత్, దాసి నాగలక్ష్మీ సంతోష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, జింకల రామకృష్ణ, వస్పరి శివకుమార్, రాజ్ కుమార్, ఎస్‌కే మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

## వికసించిన మే పుష్పం

చింతపల్లి, 27మే, ప్రభాతవార్త:

ప్రతి ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పంకోసం అనేకమంది ప్రకృతిని ఆస్వాదించేవారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. చింతపల్లి మండలం వెంకటంపేట(తీదేడు) గ్రామంలోని ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు నివాసంలో ఇంటిముందు ఉన్న గార్డెన్‌లో మే పుష్పం వికసించింది. ఈ పుష్పం ప్రతి మే నెల లోనే పుష్పిస్తుండడం దీని ప్రత్యేకత. తాజాగా పూసిన ఈ పుష్పం ఆసక్తిగా ఫోటో తీసి ఆయన ప్రభాతవార్తకు పంపించారు. ఈ నెలలో మే పుష్పాలకు మంచి ఆకర్షణ ఉంటుంది.

